నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 25, ఏప్రిల్ 2026 16 పేజీలు



# యాదాద్రిలో పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ పూజలు

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నర్ కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు

2లో...



# మూడో రోజు
# మిన్నంటిన.. నిరసనలు

- ఆందోళనలకు సంఘీభావం తెలిపిన రాజకీయ పక్షాలు
- సమ్మెను ఉధృతం చేసిన ఆర్టీసీ కార్మిక సంఘాలు
- ఆందోళన కార్యాచరణ ప్రకటన
- సమ్మె విరమణకు మంత్రుల కమిటీ ఏర్పాటు
- చర్చలతో సమస్యలు పరిష్కరించుకోవాలన్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :**

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరింది. రెండవ రోజైన గురువారం నర్సంపేట డిపో వద్ద శంకర్ గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో మూడవరోజు సమ్మె తీవ్ర రూపం దాల్చింది. అదేవిధంగా నల్లగొండ జిల్లా కట్టంగూరు కు చెందిన రావుల వెంకన్న మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో డ్రైవర్గా పనిచేస్తూ డీజిల్ ఒంటిపై పోసుకొని నిప్పు పట్టించుకునేందుకు ప్రయత్నించగా అక్కడున్న ఉద్యోగులు పోలీసులు గమనించి అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడవరోజు కార్మికుల నిరసనలు మిన్నంటాయి.

ఆర్టీసీ డిపోల ముందు మోన ప్రదర్శనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. ఈనెల 25న అన్ని డిపోల ముందు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 26న అన్ని

2లో..

# చర్చలతోనే సమస్యల.. పరిష్కారం

- ఆత్మహత్యలు వద్దు
- యువత రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నాను
- సీడ్స్ ద్వారానే తాలు సమస్య వస్తుందని అధికారులు తెలిపారు
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**

నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్ .టి. సి. కార్మికులు , ప్రభుత్వం పట్టుదలతో వెళ్లకుండా ప్రజల పక్షాన ఆలోచన చేసి , సమ్మెను విరమించే దిశగా ఆలోచన చేయాలని అన్నారు.ఆర్టీసీ కార్మికుడు శంకరయ్య గౌడ్ ఆత్మహత్య చేసుకోవడం

2లో..

# సమస్యలు చెప్పుకునే.. వేదికేదీ

- మండల సభలు నిర్వహణ లేక సర్పంచ్‌ల ఆవేదన
- సమస్యలు ఎవరి దృష్టికి తీసుకెళ్లలో తెలియని అయోమయం
- ఎంపీటీసీ లేకపోవడంతో కొనసాగాని సభలు
- ప్రత్యేక అధికారుల పాలన ఇంకెన్నాళ్లు
- పల్లెల్లో పేరుకపోతున్న మౌలిక సమస్యలు
- గతంలో మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొలువుదీరిన 1779 మంది కొత్త సర్పంచులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

మండల స్థాయిలో గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే కీలక వేదికగా ఉన్న మండల సర్వసభ్య సమావేశాలు నిలిచిపోవడంతో సర్పంచ్‌లలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రజలకు చేరువలో ఉండే స్థానిక సంస్థల వ్యవస్థ స్తబ్దుగా మారడంతో గ్రామీణ సమస్యలు పరిష్కారం కాక పేరుకుపోతున్నాయి. ఎంపీటీసీ సభ్యుల వ్యవస్థ లేకపోవడం, ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడం వంటి పరిణామాలు ఈ పరిస్థితికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.గతంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలు గ్రామాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసేవి. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఒకే వేదికపైకి వచ్చి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను చర్చించి తక్షణ నిర్ణయాలు తీసుకునేవారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, పింఛన్లు, గృహ నిర్మాణం, ఉపాధి హామీ పనులు వంటి కీలక అంశాలు ఈ సమావేశాల ద్వారా పరిష్కార దిశగా వెళ్లేవి. ప్రస్తుతం ఆ వ్యవస్థ పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామాల్లో సమస్యలు గూడుకట్టుకుంటున్నాయి.ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన 1,779 మంది సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలనే ఉత్సాహంతో ముందుకు వస్తున్నా, అధికారులతో సమన్వయం చేసుకునే వేదిక లేక చేతులు కట్టేసిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని 427 మంది సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో తలెత్తుతున్న చిన్న చిన్న సమస్యల నుంచి పెద్ద మోలిక వసతుల సమస్యల వరకు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో

2లో...

## మూడో రోజు మిన్నంటిన నిరసనలు

### మొదటి పేజీ తరువాయి..

జిల్లాలు రీజియన్లలో కార్మిక కవాత్ నిర్వహిస్తారు. 27న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలను అందజేస్తారు. 28న మహిళా ఉద్యోగులతో అన్ని డిపోలలో బతుకమ్మలతో నిరసన తెలుపుతారు. ఈనెల 29న బస్సు డిపోల ముందు అర్ధనగ్న ప్రదర్శనలు నిర్వహించేలా జేఏసీ కార్యాచరణ రూపొందించింది. 29 వరకు నిరసనలు చేపట్టాలని కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆర్టీసీ ఐకాసా కోరింది. వారి ఆందోళన కార్యక్రమాలకు పలు రాజకీయ పక్షాల నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు ఉన్నాయి. కోదాడ, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్పల్లి, దేవరకొండ, యాదగిరిగుట్ట బస్సు డిపోలు ఉన్నాయి. మూడవ రోజైన శుక్రవారం బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. పలుచోట్ల ఎలక్ట్రికల్ బస్సులు కూడా నడపలేదు. సమ్మె తీవ్ర రూపం దాల్చడంతో కొంతమేరకు అధికారులు వెనకడుగు వేశారు. ప్రైవేటు డ్రైవర్లు బస్సులను నడపవద్దని సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు కోరారు. తాము చేస్తున్న నిరసనలకు మద్దతు తెలపాలని అన్నారు. కార్మిక సంఘాలు ఆందోళన కార్యాచరణను ప్రకటించింది. పలుచోట్ల ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతుండడంతో ప్రభుత్వము దిగి వచ్చింది. సమ్మె విరమణకు మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు కమిటీలో నియమించి చర్చల బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి అప్పగించారు. 32 డిమాండ్ల పరిష్కారానికి కార్మికులు సమ్మె చేస్తున్న నేపధ్యంలో కమిటీ సభ్యులు కూలంకషంగా చర్చించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో చర్చలు జరగనున్నాయి. రాష్ట్రంలో మూడు చోట్ల ముగ్గురు కార్మికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో ప్రభుత్వము స్పందించింది. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. పిఆర్సి బకాయి లు ఉద్యోగ విరమణ సదుపాయాలను వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 60 వేల ఉద్యోగులతో కళకళలాడిన ఆర్టీసీ నేడు 38 వేల ఉద్యోగులకు పరిమితమైందని కార్మిక సంఘాల నాయకులు అంటున్నారు. సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న కార్మికులపై బెదిరింపు చర్యలకు పాల్పడితే సహించేది లేదని సిపిఐ, సిపిఎం నాయకులు అన్నారు. ప్రైవేట్ డ్రైవర్లు, కండక్టర్లు, కొత్తగా డ్రైవర్ల నియామకం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి కారణంగానే కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని నాయకులు ఆరోపిస్తున్నారు. 2025 మే నెలలో సమ్మె చేసేందుకు కార్మికులు సిద్ధం కాగా ప్రభుత్వ హామీ మేరకు విరమించారు. సంవత్సరకాలం ఆగినప్పటికీ సమస్యలు పరిష్కరించకపోవడంతో తిరిగి సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని పలు రాజకీయ పక్షాల నాయకులు, ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు అంటున్నారు. కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపో ముందు చేపట్టిన మూడోరోజు సమ్మెలో వారు పాల్గొని సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆర్టీసీ కార్మికులు చేసిన కృషి గుర్తుంచుకోవాలన్నారు. గత ప్రభుత్వం రద్దుచేసిన గుర్తింపు యూనియన్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిందని వారు గుర్తు చేశారు. ఆర్టీసీ కార్మికులతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వాలు కూడా మనుగడ సాగించలేవని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటామన్నారు. ఆర్టీసీ కార్మికులు, ప్రభుత్వము పట్టుదలకు వెళ్లకుండా ప్రజల పక్షాన ఆలోచన చేసి సమ్మెను విరమించే దిశగా చర్యలు తీసుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నల్లగొండ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకోవటం ఎంతో బాధాకరమని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంతాపం వ్యక్తం చేశారు. కేవలం చర్చల ద్వారా మాత్రమే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆత్మహత్యలతో కుటుంబాల నష్టపోతాయని ఆయన అన్నారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్య కు పాల్పడడంతో పలు రాజకీయ పక్షాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. ప్రభుత్వము ఇప్పటికైనా స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మూడవరోజు మోన ప్రదర్శన కార్యక్రమాల్లో భారత రాష్ట్ర సమితి నాయకులతోపాటు సిపిఎం, సిపిఐ, ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

## చర్చలతోనే సమస్యలు పరిష్కారం

### మొదటి పేజీ తరువాయి..

చాలా బాధాకరమని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. చర్చల ద్వారా మాత్రమే సమస్యలకు పరిష్కారం అవుతాయని, ఆత్మ హత్యల వలన కుటుంబాలు నష్టపోతాయని అన్నారు. యసంగి కొనుగోళ్ల విషయంలో కొనుగోళ్లు వేగంగా సాగుతున్నాయని, ఈసారి తాలు సమస్య ప్రధానంగా ఇబ్బంది ఉందని అన్నారు. సీడ్స్ ద్వారానే తాలు సమస్య వస్తుందని అధికారులు తెలిపారు. ధాన్యాన్ని మిల్లులు తరలించే కార్యక్రమాన్ని వేగంగా చేయాలని కోరుతున్నామని, అకాల వర్షాలతో రైతులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. సంపూర్ణంగా రైతు బంధు రాలేదు అనే అసంతృప్తి రైతుల్లో ఉన్నారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని, రైతు బోనస్, రైతు బంధు ద్వారా ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉన్న విషయం వాస్తవమని అన్నారు. రైతు బంధు, సన్నాలకు బోనస్, ఈ రెండు పథకాల విషయంలో ప్రభుత్వం ఆలోచన చేసి ఏదో ఒక పథకాన్ని సంపూర్ణం అమలు చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. రైతు బంధు లేదా రైతు బోనస్ లలో ఏ పథకం రైతులకు మేలు అవుతుందో ఆలోచన చేయాలన్నారు . మిగతా రాష్ట్రాల్లో పండిన ధాన్యాన్ని ప్రభుత్వాలు కొనడం లేదని అందువల్ల మిగిలిన రాష్ట్రాల రైతులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి అక్కడి కన్నా ఎక్కువ రేట్ కి తెలంగాణ లో అమ్ముకొని వెళుతున్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నష్టం చేసేలా ఉందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో సాయం చేయాలని కోరారు .

అయిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయడం లేదన్నారు .వాస్తవాలను పక్కన పెట్టి ప్రతిపక్షాలు రాజకీయం చేయడం తప్పని ప్రజలను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలి అని చూడొద్దన్నారు. కాళేశ్వరం ఇస్యులో పిసి ఘోష్ కమిషన్ విషయంలో ఎవరికి హైకోర్ట్ క్లిన్ చిట్ ఇవ్వలేదనిసెక్షన్ 8 ప్రకారం నోటీసులు ఇవ్వలేదు కాబట్టి హరీష్ రావు, కేసీఆర్ లపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించవద్దని హైకోర్ట్ తెలిపిందన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి, వారికి అవకాశాలు రావాలి అనే నేను కోరుకుంటున్నానని, నేను పోటీ చేసే విషయం అప్పటి రాజకీయ పరిస్థితులు బట్టి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## యాదాద్రిలో పోలీస్ కమిషనర్ సజ్జనార్ పూజలు

### మొదటి పేజీ తరువాయి..

పూలమాలతో స్వాగతం పలికి గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాందూరి వెంకటాచార్యులు, శ్రీధర్ ఆచార్యులు, సురేంద్రాచా ర్యులు, వజ్జల లక్ష్మణాచార్యులు, మాధవాచార్యులు, అధికారులు సురేందర్ రెడ్డి, సీతారామాచార్యులు, చాంద్రమోళి, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు చెప్పుకునే వేదికెది

### మొదటి పేజీ తరువాయి..

ఉన్నామని పలువురు సర్పంచ్లు వాపోతున్నారు. ఎంపీటీసీ సభ్యుల లేమి మండల స్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తోంది. గ్రామాల నుంచి వచ్చే సమస్యలు మండలానికి చేరినా, వాటిని జిల్లా స్థాయికి తీసుకెళ్లే మధ్యవర్తి వ్యవస్థ లేకపోవడంతో అనేక సమస్యలు అక్కడికక్కడే ఆగిపోతున్నాయి. దీనివల్ల అభివృద్ధి పనులు నిలిచిపోవడం, నిధుల వినియోగంలో ఆలస్యం, పథకాల అమలులో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక ప్రత్యేక అధికారుల పాలనపై కూడా సర్పంచ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులపై పనిభారం ఎక్కువగా ఉండటంతో ప్రతి గ్రామ సమస్యపై దృష్టి పెట్టడం సాధ్యం కావడం లేదని, ఫలితంగా ఫీల్డ్ స్థాయిలో సమస్యలు పెరుగుతున్నాయని వారు చెబుతున్నారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ, కాల్వల నిర్మాణం, పాఠశాలల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా, రోడ్ల దుస్థితి వంటి మౌలిక సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల సర్వసభ్య సమావేశాలు లేకపోవడం వల్ల ప్రజల సమస్యలు నేరుగా చర్చించుకునే అవకాశాలు తగ్గిపోయాయి. ప్రజలు సర్పంచ్లను ఆశ్రయించినా, సమస్యలను పై స్థాయికి తీసుకెళ్లే వ్యవస్థ లేకపోవడంతో పరిష్కారం ఆలస్యం అవుతోంది. దీనివల్ల ప్రజల్లో కూడా అసంతృప్తి పెరుగుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి మండల సర్వసభ్య సమావేశాలు కీలకమని నిపుణులు పేర్కొంటున్నారు. గ్రామీణ అభివృద్ధి వేగవంతం కావాలంటే ఈ సమావేశాలను వెంటనే పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ఎంపీటీసీ ఎన్నికలను త్వరగా నిర్వహించి మండల స్థాయి ప్రజాప్రతినిధుల వ్యవస్థను పునరుద్ధరించాలని సర్పంచ్లు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండల సర్వసభ్య సమావేశాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అధికారుల పాలనకు ముగింపు పలకాలని, గ్రామీణ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సర్పంచ్లు కోరుతున్నారు. లేకపోతే పల్లెల్లో అభివృద్ధి పూర్తిగా స్థంభించే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. వాస్తవంగా 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికలు 2024 ముగిసినప్పటికీ తిరిగి 2025 డిసెంబర్ 22న ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో నూతన సర్పంచులు కొలువుదీరి సరిగ్గా 5 మాసాల గడుస్తున్న మండల స్థాయిలో గ్రామాల్లో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కరించే వేదిక లేకుండా పోవడంతో తమ సమస్యలు ఎవరు చెప్పుకోవాలో తెలియక తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు

# రేపటినుండి యాదాద్రిలో ప్రారంభం కానున్న స్వామివారి జయంతి ఉత్సవాలు

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 24 (ప్రభాతవార్త ):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో రేపటి నుండి జయంతి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ అధికారులు అర్చకులు తెలిపారు. ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు నిర్వహిం చారు. కానీ ఈ సంవత్సరం మాత్రం ఐదు రోజులు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు, అర్చకులు పేర్కొన్నారు. ఈ ఉత్సవాల కోసం ప్రత్యేకంగా 21 మంది రుత్వికులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కాగా యాదాద్రి ప్రధాన ఆలయంలో ఐదు రోజులు, పాతగుట్టలో మూడు రోజులు, ఈ ఉత్సవాలు నిర్వహించ నున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. 26వ తేదీ ఆదివారం ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబం ధనం, రుత్వీకరణం, కుంకు మార్చన, స్వామివారి యాగశాల ప్రవేశం, మృత్ సంగ్రహణం, అంకురారోపణం, ద్వార తోరణ పూజ, అగ్ని ప్రతిష్ట, మూర్తి కుంభ ఆరాధనం, మూలమంత్రమూర్తి మంత్ర హవనములుఉంటాయి. అలాగే సాయంత్రం తిరు వెంకటపతి అలంకార సేవ, లఘు పూర్ణాహుతి. 27వ తేదీ సోమవారం లక్ష పుష్పార్చన, స్వామి వారి అలంకార సేవ ద్వార తోరణ పూజ, మూర్తి కుంభ ఆరాధన, చతుస్థానార్చన, లక్ష్మీ నరసింహ, సుదర్శన, గరుడ, మూలమంత్ర హవనాలు, అలాగే సాయంత్రం కాళీయ మర్దన అలంకార సేవ, నిత్యహవనము, హోమములు, లఘు పూర్ణహుతి. 28వ తేదీ మంగళవారం ఉదయం స్వామివారి అలంకార సేవ, 9 గంటలకు యాగశాల లో సుదర్శనం, గరుడ, మూలమంత్ర హవనాలు, సాయంత్రం గరుడ వాహనంపై అలంకార సేవ, ద్వార తోరుణ పూజ, చతుస్థానార్చన, నిత్య పూర్ణాహుతి. 29వ తేదీ బుధవారము లక్ష్మీ నరసింహ స్వామి అలంకార సేవ, 9 గంటలకు ద్వార తోరన పూజ, మూర్తి కుంభ ఆరాధన, నిత్య హవనాలు. అలాగే సాయంత్రం రామావతారంలో అలంకార సేవ, సుదర్శనం, గరుడ, మూలమంత్ర హోమములు, లఘు పూర్ణాహుతి. 30వ తేదీ గురువారం స్వామివారి అలంకరణ సేవ, 8 గంటలకు మూలమంత్ర మూర్తి మంత్ర హవనాలు. ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి ఏకోత్తర సహస్ర కలశాభిషేకము, సాయంత్రము నృసింహ ఆవిర్భావము, రుత్విక్ సన్మానము మహా నివేదన ఉత్సవ పరిసమాప్తి ఉంటాయి. అంతేకాకుండా జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ ఐదు రోజులు భక్తుల వినోదం కోసం ఆహ్లాదం కోసం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి అధికారులు అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ అండ

- కాంగ్రెస్‌పై మల్లికార్జున్ రెడ్డి విమర్శలు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త , ఏప్రిల్ 24** ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రైవేటుకు అప్పగించి కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందని ఆయన ఆరోపించారు. కేసీఆర్ హయాంలో కార్మికులకు భరోసా లభించిందని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ 32 డిమాండ్ల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించిందన్నారు. కార్మికులు ఎవరూ ఆత్మబలి దానాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ కార్మికుల అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు సూది రెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్ , సతీష్, చిన్న నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు యానాల శ్రీనివాసరెడ్డి, నాగరాజు, ఆర్టీసీ జేఏసీ చైర్మన్ యాదయ్య, జేఏసీ అధ్యక్షుడు బోయపల్లి భూషణ్ గౌడ్, కార్యదర్శి గోపాల్, సుజాత, దుర్గా, లింగమ్మ, అలెక్స్, గ్రామ నాయకులు, ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటనపై భీమ్ ఆర్మీ ఆందోళన

ఇది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య



**నార్కట్ పల్లి ప్రభాతవార్త , ఏప్రిల్ 24** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటనపై భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. శుక్రవారం నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనపై బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆరోపిస్తూ, శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్టీసీ కార్మికుల అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం స్పందించాలని, వారి హక్కులను పరిరక్షించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**కట్టంగూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త,** మండలంలోని ఈదులూరు గ్రామ సర్పంచ్ విప్పలపల్లి అనిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిత ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పని సమయంలో నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విప్పలపల్లి అనిత శ్రీనివాస్, పంచాయతీ గ్రామ కార్యదర్శి వెంకన్న, ఉపసర్పంచ్ చింత నాగార్జున, వార్డు సభ్యులు నలమాద సైదులు, దండంపల్లి శ్రీను, పొన్న రమేష్ శ్యామల తుకారం, సూరారపు అనిత తూర్పాటి లక్ష్మి. ఏఎన్ఎంలు భూదేవి, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో 2కేజీల అదనపు ధాన్యం దోపిడీ అరికట్టాలి

## పీఆర్‌పీఎస్ నూనె వెంకట్ స్వామి



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** ధాన్య కొనుగోలు కేంద్రాల్లో రైస్ మిల్లర్లు అదనంగా రెండు కేజీల ధాన్యం తీసుకుంటూ రైతులను దోపిడీ చేస్తున్నారని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరికట్టాలని ప్రజా పోరాట సమితి (పీఆర్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, వెంబావి, తాళ్లవెల్లంల, నేరడ, చిట్యాల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా ధాన్యంలో తేమ శాతం తగ్గిపోతున్నా, మిల్లర్లు తేమ, తాలు పేరుతో అదనంగా ఒక్కో క్వింటాల్‌కు రెండు కేజీల ధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేయడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం 17 శాతం తేమకు మద్దతు ధర ఇస్తామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో తేమ శాతం 10-11 శాతానికి పడిపోతున్నదని తెలిపారు. అదనపు ధాన్యం ఇవ్వాలని ఒత్తిడి చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని, దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని దోపిడీని అరికట్టాలని కోరారు. లేదంటే రైతులతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌పీఎస్ జిల్లా నాయకులు ఉయ్యాల లింగస్వామి గౌడ్, గాదె ఎల్లేష్, కాటం నరసింహ, మాలిగ లింగయ్య, మామిడి స్వామి, చినపాక సైదులు యాదవ్, నాగిళ్ల యాదయ్య, ఉయ్యాల పరమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదులూరు గౌడ సంఘం నేత గుడుగుంట్ల యాదయ్య గౌడ్ మృతి

కట్టంగూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త,

మండలంలోని ఈదులూరు గౌడ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల వెంకన్నగౌడ్ తండ్రి గుడుగుంట్ల యాదయ్య గౌడ్ గురువారం సాయంత్రం మృతి చెందారు. గుడుగుంట్ల యాదయ్య గౌడ్ గతంలో గౌడ సంఘం అధ్యక్షునిగా పనిచేశారు. శుక్రవారం జరిగిన గుడు గుంట్ల యాదయ్య గౌడ్ అంత్యక్రియల్లో వివిధ పార్టీల నాయకులు, గౌడ సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈదులూరు సర్పంచి విప్పలపల్లి అనితా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, మాజీ ఎంపీటీసీ చింత వెంకట నర్సు, టీఆర్ఎస్ జిల్లా నాయకురాలు గాజుల బుచ్చమ్మ, గోపా రాష్ట్ర సంఘం నాయకులు విజయ్ కుమార్ గౌడ్, బండారు రవికుమార్, డాక్టర్ బండారు కుమార్ గౌడ్, పాలకుర్తి యాదయ్య గౌడ్, రామస్వామి, బుచ్చి రాములు, గుడుగుంట్ల రామకృష్ణ గౌడ్, గాజుల శ్రీనివాస్, భూపతి సత్యనారాయణ గౌడ్, బూరుగు తిరుమలేష్ గౌడ్ తో పాటు పాలూరు గౌడ సంఘం నాయకులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.




# పేకాట ఆడుతున్న వ్యక్తుల అరెస్టు

**II మంది వ్యక్తులపై కేసు, నగదు స్వాధీనం....**

**రాజాపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త** రాజపేట మల్లన్న గుట్ట దగ్గర పేకాట ఆడుతున్న పదకొండు మంది వ్యక్తులను అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారీ లో ఉన్నట్లు ఎస్సై లింగారెడ్డి శుక్రవారం తెలిపారు. రాజపేట శివారు లో గల మల్లన్న గుట్ట పైన గల ఆంజనేయ స్వామి గుడి దగ్గర లో స్థలం లో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు రాజపేట ఎస్ ఐ లింగా రెడ్డి, సిబ్బంది యాదయ్య, మారుతి, ప్రదీప్, మహేష్, నరేందర్, ఘాన్సీరామ్ లు పేకాట స్థావరం పై దాడి చేసి పదకొండు మంది నిందితులు చాకలి వెంకటేష్, బట్టికారి యాదా గౌడ్, మేకల మోహన్, శ్రీరామ్ సంతోష్, పిట్లా ప్రవీణ్, ఎండి. రహీమ్, నవ్వులపల్లి రాజు, కీచనగరి ఎల్లయ్య, దండు చంద్రశేఖర్, జూపల్లి సాయిరాం, గౌటె బాస్కర్, నర్సింహులు లను అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీ లో ఉన్నారు. వారి వద్ద నుండి 62,800/రూపాయల నగదు, రెండు సెట్ ల పేక ముక్కలు, 9 సెల్ ఫోన్లు లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి ఆట్టి వ్యక్తుల ను విచారణ నిమిత్తం స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా పేకాట, అసాంఘిక, చట్ట వ్యతిరేక చర్యలకి పాల్పడినట్లుఅయితే, చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్సై లింగారెడ్డి హెచ్చరించారు.

# ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి బదిలి

హుజూర్ నగర్ క్రైం, ఏప్రిల్24, ప్రభాతవార్త:

హుజూర్ నగర్ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గా పనిచేస్తున్న మారుతి ప్రసాద్ ను రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఖమ్మం లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గా పని చేస్తున్న కాసరగడ్డ దీప ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మే నెల రెండవ తేదీ లోపు బదిలీ కాబడిన కోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆ ఉత్తర్వు లలో హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పేర్కొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

హుజూర్ నగర్ క్రైం, ఏప్రిల్24, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో హుజూర్ నగర్ పట్టణం లో గుడిసె దగ్ధమైంది. గోవిందపురం కాలనీ లోని గంగిరెద్దుల బజారులో నివసించే ఆవుదొడ్డి వెంకన్న రోజు మాదిరిగానే శుక్రవారం కూడా తమ పనుల కోసం బయటకు వెళ్లారు. ఈ క్రమములో మధ్యాహ్నం ప్రమాదవ శాత్తు షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగి బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులు , బీరువాలోని రూ20 వేలు నగదు తో సహా సామాగ్రి తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు మంటలు ఆర్పి ప్రక్కన ఉన్న గుడిసెల పైకి మంటలు వెళ్లకుండా చేసారు . సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. బాధితుల ఆదుకోవాలని కాలనీవాసులు కోరారు.

# మత్తులో మర్డర్

## లక్కీ డ్రాప్ కోసం తోటి స్నేహితుని చంపిన ఇద్దరు దోస్తులు...

**బొమ్మలరామారం ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** మత్తులో మర్డర్ చేసిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు మరియు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి గ్రామానికి చెందిన రాగిరి మధు. గాంధారి చరణ్. ఉట్ల నవీన్ ముగ్గురు కలిసి 21 ఏప్రిల్ మంగళవారం నాడు మేడిపల్లి గ్రామంలో ఉన్న హరితవనం వెంచర్లో కట్టిన భవనం లోకి వెళ్లి మద్యంతో పాటు గంజాయి తాగుతూ బుధవారం ఉదయం నాలుగు గంటల వరకు హరితవనంలో ఉన్న బిల్డింగ్ లోనే ఉండగా రాయిగిరి మధుకు తోటి స్నేహితులైన గాంధారి చరణ్ కు ఉట్ల నవీన్ కు మధ్య మాటల యుద్ధం మొదలై మందు బాటిల్ లో లక్కీ డ్రాప్ కోసం మాటా మాటా పెరిగి



గాంధారి చరణ్ ఉట్ల నవీన్ కలిసి పక్కనే ఉన్న రాడ్డుతో రాయగిరి మధు తలపై కొట్టగా అక్కడికక్కడే మధు చనిపోవడంతో మృతదేహాన్ని వెంచర్ సమీపంలో ఉన్న పామీర్రేట్ కాల్వలో ఉన్న కంపచెట్ల మధ్యలో పడవేశారు. హత్య చేసిన ఇద్దరు స్నేహితులు పోలీస్ స్టేషన్కు వచ్చి లొంగిపోవడంతో విషయం బయటకు వచ్చింది. మృతుడు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో ఎస్సై బుగ్గ శ్రీశైలం ఆధ్వర్యంలో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పిటల్ పంపారు. మృతుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బుగ్గ శ్రీశైలం తెలిపారు..

**విచ్చలవిడిగా గంజాయి ఆ మత్తులో ఉన్న ఈ మడ్డర్ హ......?**

: బొమ్మలరామారం మండలం హైదరాబాద్ అతి సమీపంలో ఉండగా ఇక్కడ యదేచ్చగా గంజాయి బ్యాచ్ గంజాయి తాగుతూనే ఉన్నారు గంజాయి మత్తులో రాత్రి నుండి తెల్లారి వరకు ఊరు చివరలో ఉన్న పాడుబడ్డ వెంచర్లు పాడుబడ్డ బిల్డింగ్ ఆసరాగా చేసుకుని అక్కడే గంజాయి తాగుతూ అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ నానా హంగామా చేస్తూ ప్రజలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఎస్సై బుగ్గ శ్రీశైలం బొమ్మలరామారం స్టేషన్ ఎస్సైగా చేపట్టినప్పటి నుండి మండలంలో గంజాయి తాగే సభ్యులకు గుండెల్లో గుబులు పుడుతూనే ఉంది గంజాయి కి బానిసైన కొందరు వ్యక్తులు గంజాయి అమ్మే వ్యక్తులను ఎస్ఐ బుగ్గ శ్రీశైలం ఆధ్వర్యంలో కేసులు నమోదు చేసి జైలు కు పంపిన కొందరు వ్యక్తులు గంజాయి మత్తుకు బానిసై ఎక్కడనో తెచ్చుకొని ఇలా ఆ గంజాయి కూడా ఎస్సై మండలానికి రానివ్వడంతో మద్యం బాగా సేవించి ఇలా చావుపైకి తెచ్చుకుంటున్నారు... మృతుడు రాయగిరి మధు పై గతంలో గంజాయి కేసు తో పాటు మర్డర్ కేసు ఉందని పోలీసులు తెలుపుతున్నారు ఇలాంటి వారికి సహకరిస్తున్న వారిపై గంజాయి మత్తు వదలని వ్యక్తులపై ఎస్సై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని గంజాయి మత్తును వీడే విధంగా చర్యలు చేపట్టాలని మండలం గంజాయి రహిత మండలం గా తయారు చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు...

## మత్స్య సహకార కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**

మండలం లోని వేణుగోపాలపురం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా అల్లి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి సీనియర్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ అధికారి బి చంద్రకళ గ్రామపంచాయతీలో నామినేషన్ల స్వీకరణ అనంతరం 9 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు అల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గొర్రె ఉపేందర్, కార్యదర్శిఅల్లి గురిజీ ,డైరెక్టర్లు అల్లి నాగేందర్, గొర్రె వెంకటేశ్వర్లు, గొర్రె ఎల్లేష్, నార్ల శీను, నార్ల వెంకన్న,



అల్లి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు

## నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గాల నియామకం

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 107 పిఏసిఎస్‌లు**

**నడిగూడెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

:ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గాలను నియమించేందుకు రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. 2025 ఫిబ్రవరిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆరు మాసాలు పదవీకాలం పొడిగించారు. గత సంవత్సరం ఆగస్టు నుంచి ప్రత్యేక అధికారులను నియమించారు. 9 మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో పిఏసిఎస్ లు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా నామినేటెడ్ పద్ధతి లో పాలకవర్గాలను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో సహకార శాఖ అధికారులు నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గాలను నియమించేందుకు కసరత్తు చేస్తున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో 107 వ్యవసాయ పరపతిసహకార సంఘాలు ఉన్నాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాల తరహాలో పిఏసిఎస్ పాలకవర్గాలు ఏర్పడనున్నాయి. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, జిల్లా నాగార్జున మార్కెటింగ్ సొసైటీలకు కూడా పాలకవర్గాలను నియమించనున్నారు. కొంతకాలంగా పిఏసిఎస్ లకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారా అని ఎదురుచూస్తున్న రైతులకు ప్రభుత్వము తీపి కబురు చెప్పింది. రాష్ట్ర క్యాబినెట్లో నామినేటెడ్ పాలకవర్గాలను ఏర్పాటు చేస్తామని నిర్ణయించడంతో త్వరలో కొత్త పాలకవర్గాలు ఏర్పడనున్నాయి

# పంచాయతీరాజ్ వ్యవస్థ తోనే గ్రామాల అభివృద్ధి

**నడిగూడెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



:ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ అని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1991లో ప్రధానమంత్రి పీవీ నరసింహారావు హయంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టారని 1992 లో ఆమోదం పొంది, 1993 ఏప్రిల్ 24న బిల్లు అమల్లోకి వచ్చిందని అదే రోజును పంచాయతీరాజ్ వ్యవస్థ దినోత్సవంగా పరిగణించటం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ఒకే విధానమైన పంచాయతీ వ్యవస్థ ఉండాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ ప్రజలే గ్రామ అభివృద్ధికి పాటుపడేందుకు వీలు కల్పించారని దీంతో పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి తోడ్పడిందన్నారు.గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన ప్రతిజ్ఞను ప్రజలతో చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దున్నా లింగయ్య, పోలెబోయిన విజయ నాగరాజ్,నాగవరపు సరస్వతి రాము, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, వివో నోసిన లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పంచాయతీ రాజ్ డే

**నడిగూడెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలో వివిధ గ్రామాలలో పంచాయతీ రాజ్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. 1991లో 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయత్ రాజ్ వ్యవస్థ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టారని 1992లో ఆమోదం పొంది తర్వాత బిల్లు లోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బూత్కూరి వెంకటరెడ్డి, నరసింహారావు, సరోజన, సోమయ్య, నాగేశ్వరరావు, రుక్మిణి, కేశ గాని సరిత, ధారావత్ వరలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య సేవలు అభినందనీయం

**కోదాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**

నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురం కాలనీ 1వ వార్డులో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి,స్థానిక కౌన్సిలర్ సామినేని రజని నరేష్ లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. యశోద ఆసుపత్రి వైద్యులు 300 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించగా, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన వారిని సూర్యాపేటకు తీసుకువెళ్లారు.ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం గొప్ప విషయమని స్థానిక కౌన్సిలర్ సామినేని రజనినరేష్,



ట్రస్ట్ సభ్యులను ప్రశంసించారు. ఈ సందర్భంగా వైద్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్,ఒరుగంటి కిట్టు, దేవరశెట్టి వెంకటేశ్వరరావు, కాలంగి వెంకటేశ్వర్లు, కందిబండ నాగేశ్వరరావు,వంకాయల ప్రసాద్, గుడుగుంట్ల సాయి, వెంపటి ప్రసాద్, వంకాయల స్వాతి, వంగవీటి రామారావు,వెంపటి వెంకటరమణ తదితరులు పాల్గొనారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం తీసుకోవాలి

**మునగాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

:గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యత తీసుకోవాలని సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు.మండల పరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే పల్లెలు బాగుండాలని పల్లెలు బాగుంటేనే రాష్ట్రాలు దేశం బాగుంటుందని ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీ లు కీలకమని తెలిపారు. ఆ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని అలాగే గ్రామాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని



సూచించారు. గ్రామ సభలో చర్చించడం ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అనంతరం అందరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో పనుల తీర్మానాలను చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ వార్డ్ సభ్యులు వీరబోయిన నరేష్ రేవూరి కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సత్యసాయి ఆరాధన మహోత్సవాలు.

**కోదాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 15వ ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సాయి మందిరంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి సేవా సమితి, శ్రీ సత్యసాయి యువజన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. తెల్లవారుజామున ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, మహిళలతో తీరొక్క పూలతో సహస్ర నామార్చన కార్యక్రమాలు కనుల పండువగ జరిగాయి. మధ్యాహ్నం బాబా వారిని స్మరిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహానారాయణ సేవ అన్నదానంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ బాబా చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. బాబా కరుణా కటాక్షాల తో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సెక్టార్ స్థాయిలో గ్రాడ్యుయేషన్ డే

**మునగాల ,ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

:మండల పరిధిలోనిమాధవరం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ స్థాయి గ్రాడ్యుయేషన్ డే (పట్టభద్రుల దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూ) నరసింహారావు మాట్లాడుతూ నేటి విద్యా విధానంలో కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తున్న తరుణంలో మాధవరం సెక్టార్ అంగన్వాడి కేంద్రంలో ఒక సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టడం శుభసూచికమన్నారు. ప్రైవేట్ ప్రీ స్కూళ్లకు దీటుగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి అంగన్వాడి విద్య నాణ్యతను చాటి చెప్పిందన్నారు. చిన్నారులకు విద్యను అందించడంతోపాటు పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలను అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పారిజాత , మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి , మాధవరం సెక్టార్ సూపర్వైజర్ స్వర్ణలత, గ్రామ పంచాయతీ సెక్రెటరీ అక్షిత , స్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ , మాధవరం సెక్టార్ లోని అంగన్వాడి టీచర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**మాజీ ఎమ్మెల్యే భగత్**

**హాలియా, ప్రభాతవార్త,ఏప్రిల్ 24:**

ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోనే తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్టీసీ కార్మికులందరికీ సంఘీభావం తెలియజేశారు. తెలంగాణ సాధించిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు నిధులు నియామకాలు ఈ మూడు రంగాలను తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా కేసిఆర్ తీర్చిదిద్దారన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ప్రజలకు 37 లక్షల ఎకరాలకు నీరు అందించే ఒక పెద్ద ప్రాజెక్టు నిర్మించాలని మేడిగడ్డ ప్రాజెక్టులు రెండు పిల్లర్లు కుంగి పోతే తక్షణమే మరమ్మతులు చేసి రైతులకు నీరు అందించకుండా కేసీఆర్ని బదనం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేసిందన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటిదన్నారు. అదేవిధంగా గ్రామాలలో ధాన్యం



కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను నెరవేర్చే వరకు వారికి మద్దతును తెలుపుతామన్నారు. కార్యక్రమంలో ఇస్రావత్ రామచంద్రనాయక్, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, వడ్డే సతీష్ రెడ్డి, వర్ర వెంకటరెడ్డి, కర్ణ నర్సిరెడ్డి, రాంబాబు, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కూరాకుల అంతయ్య, పిల్లి వెంకట్ యాదవ్, సైదాచారి, ఆంజనేయులు, కడమంచి శీను, ముత్యంరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



**త్రిపురారం, ఏప్రిల్ 24. ప్రభాతవార్త:.**

భారత రాజ్యాంగం 73వ చట్టసవరణ అనుసరించి 1993 ఏప్రిల్ 24 నుండి అమల్లోకి వచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ గుర్తింపు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో స్థానిక సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు . త్రిపురారం, పెద్దదేవులపల్లి, దుగ్గేపల్లి, బొర్రాయిపాలెం, లోక్యా తండా తదితర గ్రామాలలో స్థానిక సర్పంచులు బైరం లక్షీ ్మ కృష్ణ, గుండెబోయిన వెంకటేశ్వర్లు, మేకల వెంకట్, రాయి నబోయిన పుల్లయ్య, నేనావత్ జ్యోతి కాంతారావు లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అధికార వికేంద్రీకరణ, స్థానిక ప్రజల భాగస్వామ్యం, గ్రామాభివృద్ధి, ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్ల కల్పన కొరకు ఉద్దేశించిన బల్వంతరాయ్ మె హతా కమిటీ సిఫారసుల మేరకు స్థానిక సంస్థలను బలపరచడంతో పాటు గ్రామీణ స్వ పరిపాలనకు గ్రామీణ భారతావణి ని చేరువ చేసేందుకు 2010 జాతీయ పంచాయతీరాజ్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ పాలక మండళ్లు, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగావీరబ్రహ్మేంద్రస్వామి 24 వ వార్షికోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 24**



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబ దేవి సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి శివ వీరబ్రహ్మేంద్రస్వామి 24వ వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగాతెల్లవారుజామున 5 గంటలకు గణపతి పూజ, 7 గంటలకు యజ్ఞ కార్యక్రమం, ఉదయం ఉత్సవమూర్తులకు ఎదురుకొల్లు, అనంతరం అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం పురోహితుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్నం బాలాజీ రైస్ మిల్ వారి సహకారంతో కళ్యాణ మాసానికి విచ్చేసిన భక్తులకు



మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి గ్రామపురవీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని డప్పు వాయిద్యాలు, కోలాటాల నడుమ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మానంద రెడ్డి, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ గార్లపాటిగోవర్ధన్, పంగ వెంకటేశ్వర్లు కంచోజు కృష్ణమాచారి, ఉడుతూరి భాస్కర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, ఉడుతూరు అంజిరెడ్డి, పాతనబోయిన సురేష్, వీరబోయిన రాజేష్, ఏడుకొండలు, అలుగుల జంగారెడ్డి, మేకల సతీష్, పిల్లి శీను, నర్సింగ్ సైదులు, శ్రీనివాస్ రెడ్డి, మద్దెల మల్లయ్య, కూన్రెడ్డి సుదర్శన్ రెడ్డి, పురోహితులు నరసింహ చారి, ఏడుకొండలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు మారెమ్మ తల్లి మహా జాతర

**త్రిపురారం,ఏప్రిల్ 24. ప్రభాతవార్త**



మండలంలోని రాగడప గ్రామపంచాయతీ శివారులో వేంచేసి ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ మారెమ్మ తల్లి మహా జాతర ఈనెల 26న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం స్థానిక సర్పంచ్ షేక్ సఫియా బేగం ఆలయ కమిటీ ధర్మకర్తలు పూజారుల తో కలిసి జాతర నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతరకు త్రిపురారం మండలంలోని పలు గ్రామాల భక్తులతో పాటు దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ, తిరుమలగిరి సాగర్ తదితర మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున వేసవి తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస వసతులు కల్పించినట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలన్నారు దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరచడంతో పాటు దేవాలయానికి రంగులు వేసి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు.

# హైకోర్ట్ తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు

**తుంగతుర్తి. ఏప్రిల్ 24. ప్రభాతవార్త**



కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పి సి ఘోష్ కమిషన్ నివేదిక అంత తప్పుల తడక అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కుట్ర బయట పడిందని అన్నారు. కేసీఆర్,హరీష్ రావు లను బదనాం చేసేందుకే కమిషన్ వేసి ప్రజా ధనం లూటీ చేశారని అన్నారు. తాము అధికారంలోకి రావడానికి ఇచ్చిన తప్పుడు వాగ్దానాలు అమలు చేయలేక ప్రజలను మభ్య పెట్టి కాలయాపన చేసేందుకే కమిషన్ వేశారని అన్నారు. ఇలాంటి తప్పుడు కమీషన్ లు, కేసులు వేస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకత్వాన్ని వేధిస్తూ రెండున్నర ఏండ్లు గడిపారని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ,కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో అంతులేని వ్యతిరేకత పెరిగిందని ,ఎప్పుడూ అవకాశం వస్తె అప్పుడు కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు .ఆర్టీసీ కార్మికులు ఆత్మ హత్యలు చేసుకోవద్దు, పోరాటం ద్వారా హక్కులు సాధించుకోవాలి ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ఎన్నికల మ్యానిపేస్తో లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చాలని. సమ్మె త్వరగా విరమింప చేయాలని, ప్రయాణికుల ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపగాని రమేష్ ,తడకమళ్ళ రవికుమార్,ఉప్పల నాగమల్లు,గ్రామ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,నల్లబెల్లి వెంకటేష్,కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్ పాల్గొన్నారు

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది

**సూర్యాపేటలో మెప్మా సమీక్ష సమావేశం**

**.సూర్యాపేట, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త)**



:సూర్యాపేట పట్టణంలోని స్టార్ బ్యాంకేట్ హాల్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సమాఖ్య అధ్యక్షులు, రిసోర్స్ పర్సన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో మహిళా సంఘాల పాత్ర కీలకమని, సుమారు 25 వేల మంది మహిళలు భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. పనితీరులో అలసత్వం విడిచిపెట్టి క్రమశిక్షణతో పనిచేస్తే మళ్లీ అవార్డులు సాధించే దిశ గా పని చేయాలన్నారు. స్త్రీ నిధి రుణాల రికవరీపై దృష్టి పెట్టి అర్హులకు మాత్రమే రుణాలు ఇవ్వాలని సూచించారు. మహిళా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, సూర్యాపేటను 116 మున్సిపాలిటీల్లో నంబర్ వన్‌గా నిలపాలని పిలుపునిచ్చారు.నిజాయితీగా, నిబద్ధతతో పని చేసి మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు

# చలివేంద్రం ప్రారంభం

**త్రిపురారం, ఏప్రిల్ 24. ప్రభాతవార్త:.**

త్రిపురారంగ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ పి క్యాంపు ఆవరణలో శుక్రవారం చలివేంద్రాన్ని సర్పంచ్ బైరం లక్షి ్మ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రయాణికులు బాటసారు ల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో కూలీలకు అవసరమైన మంచినీరు, నీడ,ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, ఉప సర్పంచ్ అనుముల నాగమణి, వార్డు సభ్యులు, క్షేత్ర సహాయకులు వెంకన్న, సిబ్బంది తదితరులున్నారు



## జన గణన ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్ల శిక్షణ శిబిరాన్ని పరిశీలన

### ...జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**చండూరు,ఏప్రిల్24,ప్రభాతవార్త:** జనాభా సర్వే 2027 ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్లకు చండూరులో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించి శిక్షణను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్యూమరేటర్‌లు నియమ నిబంధనలకు అనుకూలంగా పని చేయాలని, ఇండ్ల గణన సమయంలో ఏ ఒక్క ఇంటిని వదిలేయకుండా సర్వే చేయాలని సూచిస్తూ, ఈ ఇండ్ల గణన కార్యక్రమం మే 11, 2026నుండి, జూన్ 9, 2027 వరకు కొనసాగుతుందని దీనికి ప్రజలందరూ సహకరించి తమ యొక్క వివరాలను నిష్పక్షపాతంగా తెలియజేయాలని సూచించారు. అలాగే ఏప్రిల్ 26 నుండి మే 9 సెల్ఫ్




ఎన్యుమరేషన్ పోర్టల్‌లో ప్రజలే తమ వివరాలను సొంతంగా నమోదు చేసుకోనే అవకాశం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి, తాహాశీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపిడివో యాదగిరి, ఎంఈవో సుధాకర్ రెడ్డి, ఎంపిఎస్ఓ నర్సింహ, ఫీల్డ్ లెవల్ ట్రైనర్స్ యం. వెంకటేశ్వర్లు, పి. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కోఆప్షన్ సభ్యునికి సన్మానం

చండూరు,ఏప్రిల్24,ప్రభాతవార్త:



చండూర్ మున్సిపల్‌లో నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖలీల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇరిగి వెంకటేశం ,ఇరిగి చరణ్, సంజీవరెడ్డి, నాగేంద్రబాబు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల సంతాన నిరోధక కేంద్రానికి స్థల పరిశీలన చేసిన కలెక్టర్

మునుగోడు ఏప్రిల్ 24 ( ప్రభాతవార్త)

వీధి కుక్కల సంతాన నిరోధక కేంద్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ స్థల పరిశీలన చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మూతపడిన సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆయన సందర్శించి వీధి కుక్కల సంతానాన్ని నియంత్రించడానికి కేంద్రంగా ఏర్పాటు విషయమై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల నియంత్రించడానికి, రేబిస్ వ్యాధిని అరికట్టడానికి సంతాన నిరోధక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో క్లస్టర్ వారిగా కేంద్రాలను ఏర్పాటు చేసి కుక్కలకు స్టేరిలైజేషన్, యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో



చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి, ఎంపీడీవో యుగేందర్ రెడ్డి, తహాశీల్దార్ నేలపట్ల నరేష్, గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం...

చండూరు,ఏప్రిల్24,ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంత ఇంటి కల నెరవేరిందని చండూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో 4 వ వార్డు అంగడిపేటలో పనస మహేష్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్, ఇందిరమ్మ ఇల్లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం

### .....రిటైర్డ్ ఉద్యోగుల సంఘం



**చండూరు,ఏప్రిల్24,ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం చేపట్టిన సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తున్నట్లు చండూరు మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గోన సత్య నారాయణరావు, ప్రధాన కార్యదర్శి రాజలింగం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగి శంకర్ గౌడ్ మృతిపట్ల ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. ప్రజలకు సేవలు అందించే ఆర్టీసీ కార్మికులు కష్టం త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. బస్సులు బందు కావడం వలన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గాలేంక జీవరత్నం, మహబూబ్, పోలా జగతయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు. .

## ఉపాధి కూలీలకు వేసవి సేద తీర్చిన సర్పంచ్

మర్రిగూడ,ఏప్రిల్24,ప్రభాతవార్త:



మండలంలోని దామర భీమనపల్లి గ్రామంలోని ఉపాధి కూలీలకు వేసవి సేద తీర్చేందుకు ఆ గ్రామ సర్పంచ్ జిల్లా అలివేలు కృష్ణయ్య శుక్రవారం త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉపాధి కూలీలకు అందజేశారు. మండే ఎండలో మిట్ట మధ్యాహ్నం వేళ కూలీలు అనారోగ్యానికి గురికాకుండా తమ పనిని నిర్విఘ్నంగా కొనసాగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు సర్పంచ్ తెలిపారు. అయితే వేసవి తీవ్ర ప్రభావాన్ని అధిగమించేందుకు సర్వత్రా కూలీలు తగు ముందు జాగ్రత్తలు పాటించి పనులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మరియమ్మ, లక్ష్మి మ్మ, ఆశ వర్కర్లు జయమ్మ, భాగ్యమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్‌డి జహంగీర్, వార్డుసభ్యులు అంబల్ల రవి గౌడ్ సుమతి, గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా శివర్ల రమేష్

చింతపల్లి,ఏప్రిల్24,ప్రభాతవార్త:



బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన శివర్ల రమేష్ యాదవ్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర కార్యవర్గం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న తనను గుర్తించి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అవకాశం కల్పించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవ పురం లక్ష్మీ మ్మ నరసయ్య, సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్, కార్యదర్శి తూటపల్లి రవి కుమార్, జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డిలకు రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివర్ల రమేష్ మాట్లాడుతూ తనకు అప్పజెప్పిన బాధ్యతలను నిబద్ధత, నిజాయితీతో నిర్వర్తించి రైతుల సమస్యల పరిష్కారానికి అంకితమవుతానని తెలిపారు. తనను గుర్తించి ఇచ్చిన పార్టీ బాధ్యతలకు సంపూర్ణ న్యాయం చేకూరుస్తానని తెలియపరుస్తూ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యత ఇచ్చి పార్టీలో తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రధాని మోదీ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రైతుల సమస్యలపై కిసాన్ మోర్చా నిరంతరం కృషి చేస్తుందన్నారు.

## తిరుగండ్లపల్లి బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్

మర్రిగూడ,ఏప్రిల్24,ప్రభాతవార్త:



ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం తిరుగండ్లపల్లి బస్టాండ్‌లో గ్రామ సర్పంచ్ పందుల లక్ష్మమ్మ జంగయ్యగౌడ్ శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. మాల్ మర్రిగూడ ప్రధాన ప్రధాన రహదారిపై గల తిరగండ్లపెల్లి స్టేజి వద్ద త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడం పట్ల ప్రజలు సర్పంచ్‌ను అభినందించారు. తిరగండ్లపెల్లి, తమ్మడపల్లి చౌరస్తా లో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రయాణికులు చర్చించు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపతిరెడ్డి, ఎంపీడీవో మున్నయ్య, పంచాయతీ సెక్రెటరీ నాగమణి, గ్రామపంచాయితీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కేశ్యతండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి,ఏప్రిల్24,ప్రభాతవార్త:




కేశ్యతండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్ స్టాప్ ఆవరణలో కేశ్యతండా సర్పంచ్ రమావత్ రాజు నాయక్ శుక్రవారం చలివేంద్రం ప్రారం భించారు. వేసవి కాలంలో రోడ్డు వెంబడివెళ్లే ప్రయాణి కులకు, బాటసారులకు ఇబ్బంది లేకుండా నీటి వసతిని కల్పించడం జరిగిందని ఇట్టి చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. చలివేంద్రం ఏర్పాటు ద్వారా గ్రామ ప్రజల దాహార్తిని తీరుస్తున్నందుకు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ గుండాల వెంకటయ్య, ఉప సర్పంచ్ పద్మా భీమ్లా నాయక్, సీనియర్ నాయకులు లాలు నాయక్, చందర్ నాయక్, బిచ్య నాయక్, భాన్య నాయక్, అంగన్వాడీ టీచర్ కవిత, గ్రామ మహిళలు, పాల్గొన్నారు.




# హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ డైవర్షన్ రాజకీయాలు

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్



**నకిరేకల్, ప్రభాత వార్త .ఏప్రిల్ 24,** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని నకిరేకల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పిసి గోష్ కమిషన్ నివేదిక పూర్తిగా తప్పుల తడకగా ఉందన్నారు. కమిషన్ నివేదిక ప్రకారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్ రావుపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని హైకోర్టు తీర్పు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర బట్టబయలైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం తగ్గిపోయిందన్నారు. ఎప్పుడైనా ఎన్నికలు జరిగినా కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం రమేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి చాడ హతీష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, కట్ట వెంకటరెడ్డి, జేరిపోతుల చంద్రమౌళి, నూక జానయ్య, మామిడి రమేష్, పనికర కమలాకర్, బాకీ ఎంకన్న, అక్కెనపల్లి శ్రీరాములు, రాచకొండ గణేష్, అశోక్ రెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్లు దాటిన రైతులకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలి

### ఏఐకేఎంఎస్ నల్లగొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**శాలిగౌరారం, ప్రభాతవార్త. ఏప్రిల్ 24,** 50 సంవత్సరాలు దాటిన రైతులందరికీ నెలకు రూ.5 వేల పింఛన్ అందించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ డిమాండ్ చేశారు. శాలిగౌరారం మండలం ఇటుకలపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నల్లగొండ జిల్లా 11వ మహాసభకు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్ పోరాటాలపై దిశానిర్దేశం చేశారు. నూతన కార్యదర్శి ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను మహాసభ ఆమోదించింది. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన విత్తన, విద్యుత్ చట్టాలను ఎత్తివేయాలని కోరారు. ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించాలని, ఢిల్లీ రైతుల పోరాట సమయంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ నిర్వాసితులకు పరిహారం చెల్లించి నదిని ప్రక్షాళన చేయాలని, జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన రైతులకు నెలకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని, పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని, అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని తీర్మానించారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్ 13మందితో కూడిన జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించగా, ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా జ్వాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా గజ్జి రవి, వేముల శంకర్, ప్రధాన కార్యదర్శిగా అంబటి చిరంజీవి, సహాయ కార్యదర్శులుగా సిలువేరు జానయ్య, అంబటి కృష్ణ మూర్తి, కోశాధికారిగా పుట్ట సత్తయ్య, సభ్యులుగా బీరెడ్డి సత్తిరెడ్డి, కల్లూరి అయోధ్య, ముస్కు అనంతరెడ్డి, కుంభం వెంకటేశం, బూరుగు సత్తయ్య, అంబటి నర్సయ్యలను ఎన్నుకున్నారు. ఈమేరకు నూతన కమిటీ సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించరాదు

చిట్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఆర్డిఓ వెంకట్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వరి సేకరణకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడుతూ మిల్లుకు వచ్చిన లారీలను అదే రోజు అన్లోడ్ చేయాలని తెలిపారు. మొత్తంగా 54 లారీలను అన్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి మిల్లుకు జిపిఆర్ఎస్ నియమించి వచ్చిన లారీలను వరుస క్రమంలో అన్లోడ్ చేయడానికి ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని 15 పీఏసీ ధాన్యం సేకరణ కేంద్రాలలో లారీల కొరత లేకుండా చూడాలని లారీ యజమానులకు తెలిపారు. నల్గొండ ఎం.వి.ఐ లావణ్య, తాసిల్దార్ విజయకుమార్, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, రైస్ మిల్లర్లు తేరేటిపల్లి హనుమంతు, పందిరి శ్రీనివాసులు, లారీ యజమానుల సంఘం బాధ్యులు రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వట్టిమర్తిలో పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ శుక్రవారం గ్రామాభివృద్ధి, పారిశుధ్య పరిరక్షణలో కృషి చేస్తున్న పంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య సాధనలో పంచాయతీ సిబ్బంది సేవలు అమూల్యమని అన్నారు. నిరంతరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వలిగొండ పరమేష్, ఉపసర్పంచ్ బెల్లి భవాని, వార్డు సభ్యురాలు నర్రా రాములమ్మ, అంగన్వాడీ టీచర్లు అరుణ, ఇంద్ర, ఆశావర్కర్లు నాగరాణి, రజిత, గ్రామ పెద్దలు మేడి శ్రీను, దూదిగామ మల్లయ్య పాల్గొన్నారు.

# చిన్నకాపర్తిలో పంచాయతీ రాజ్ దినోత్సవం

### ప్రత్యేక గ్రామసభ



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో సర్పంచ్ ఆవుల సుందరయ్య అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, రైతులు, మహిళలు, యువకులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి గ్రామ పంచాయతీ పునాదిగా నిలుస్తుందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధం, ఉపాధి హామీ, రైతు సమస్యలు, మహిళా సాధికారత వంటి అంశాలపై చర్చించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామ స్వరాజ్యమే దేశానికి పునాది అనే నినాదంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సంతోష్ నగర్ మన ఫ్రెండ్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నకిరేకల్, ప్రభాతవార్త. ఏప్రిల్ 24,** నకిరేకల్ మున్సిపాలిటీ 4వ వార్డులోని సంతోష్ నగర్ కాలనీ అభివృద్ధి కోసం సంతోష్ నగర్-మన ఫ్రెండ్స్ పేరిట నూతన కార్యవర్గాన్ని కాలనీ పెద్దల సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా న్యాయ వాది అక్కెనపల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు పోడిశెట్టి శంకర్, కోశాధికారిగా న్యూవిజన్ పాఠశాల కరస్పాండెంట్ కొంగరి లింగయ్య తో పాటు పలువురిని గౌరవాధ్యక్షులు, కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్‌ను తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఆరెగూడెంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కార్మికుడికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధి వేగవంతం అవడంతో పాటు ప్రజల జీవనోపాధి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జుంజు రాజు, పంచాయతీ కార్యదర్శి శారద, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్, కూలీలు పాల్గొన్నారు.

# ఏ ఐ ఎడిటింగ్‌లో ప్రథమ స్థానం

### - అక్కేనేపల్లి విద్యార్థి సోహైల్‌కు అభినందనలు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త , ఏప్రిల్ 24** నార్కట్పల్లి ఎస్ పి ఆర్ స్కూల్‌లో నిర్వహించిన ఏఐ ఎడిటింగ్ పోటీలలో అక్కేనేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి సోహైల్ ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు సోహైల్ ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో అక్రమ ఇసుక, చెరువుల మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ .బి .చంద్రశేఖర్

నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .ఏప్రిల్ 24

శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పి సంయుక్తంగా ఆర్డిఓలు తహసిల్దారులు డీఎస్పీలు ఎంపీడీవోలు, ఎస్ఎస్వోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా పర్మిషన్ లేకుండా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తే సంబంధిత వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. చెరువుల నుండి మట్టి తీస్తే కూడా అనుమతి లేకుండా చేస్తే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అవసరాల కోసం మట్టి తీసుకోవాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మేరకు ఇసుకను లీగల్గా అందుబాటులో ఉంచాలని, కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో ఇసుక రీచ్లను ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. అనేశ్వరం గుట్ట చెరువు, కనగల్లు తిమ్మన్నగూడెం చెరువుల వద్ద అక్రమ తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం,రవాణాతో అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే వేములపల్లి మండలం బొమ్మకల్లు, రావులపెంట ప్రాంతాల్లో కొత్తగా రెండు ఇసుక రీచ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. దేవరకొండ లో కూడా ఇసుక రీచ్ అవసరాన్ని పరిశీలించి ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లా ఎస్పి శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ అక్రమ తవ్వకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు. ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా లేదా మట్టి తవ్వకాలు



కనిపిస్తే వెంటనే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. సంబంధిత వాహనాలను సీజ్ చేసి, నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డ్రైవర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి లీగల్ విధానాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రెండు మూడు రోజుల్లో జిల్లాలో పూర్తిగా అక్రమ తవ్వకాలను నియంత్రించేలా పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా అభివృద్ధి, ప్రజల అవసరాల దృష్ట్యా ఇసుక సరఫరా పూర్తిగా చట్టబద్ధంగా జరగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో . రెవిన్యూ అదనపుకలెక్టర్ జె శ్రీనివాస్. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి. మైనింగ్ జిల్లా అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు

# తెలంగాణ ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**శ్రీనివాస్ గౌడ్ డిమాండ్.**




**దేవరకొండ, ఏప్రిల్ 24,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో తెలంగాణ ఆర్టీసీ కార్మికుల మూడవరోజు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు జేఏసీ సంఘాలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ర్యాలీలో పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా నర్సంపేట డిపోలో ఆత్మహుతి చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి విషాదకరం. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆత్మహత్యలు వద్దు ఆత్మాభిమానం ముద్దు, తను చాలించకు సమస్యతో తలపడు అని కార్మికుల లోకానికి చెప్పారు. ఆత్మహుతి కాదు ప్రభుత్వ హత్య నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి టిఎస్ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తానని, నూతన పిఆర్సిని ప్రకటిస్తామని, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని, కార్మికుల యొక్క అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పారు. పరిష్కరించకపోవడం వలన కార్మికులను మోసం చేసినట్లే అని వెంటనే ప్రభుత్వం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి సాధించుకుంటామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, టీజీ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఇరుగద్దిండల శ్రీను, వైఎస్ చైర్మన్ ఓరుగంటి రమేష్ గౌడ్, గడ్డం రాజేందర్ గౌడ్, నాగమణి,యాదమ్మ ,పుష్పలత, సుస్మిత, పున్న బిక్షమయ్య, యాదయ్య చారి, విజయమ్మ, రంజాన్ బేక్, చెరుకు అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ అడ్వాన్స్ బడిబాట ప్రారంభం

## ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్పొరేట్ స్థాయి విద్య - సర్పంచ్ భరత్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త , ఏప్రిల్ 24** గ్రామీణ విద్యకు నూతన దిశను చూపించే"ప్రొఫెసర్ జయశంకర్ అడ్వాన్స్ బడిబాట" కార్యక్రమం నార్కట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ పచ్చజెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నార్కట్పల్లి ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో విద్య అందిస్తున్నదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల క్రమశిక్షణ ఈ పాఠశాలను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని ప్రశంసించారు. పాఠశాలలో ఐఐటి ఫౌండేషన్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్యతో పాటు ఆధునిక రోబోటిక్స్ శిక్షణ అందించడం గ్రామీణ విద్యార్థులకు కొత్త అవకాశాలను తెరుస్తోందని తెలిపారు. విద్యావంతులు అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకంలో కాన్సెప్ట్ ఆధారిత బోధనతో విద్యార్థులు పోటీ ప్రపంచానికి సిద్ధమవుతున్నారని అన్నారు.ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఉదయం టిఫిన్, పోషకాహారంతో కూడిన



మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, షూస్, యూనిఫాం ఉపకరణాలు తదితరంగా 24 అంశాలతో కూడిన విద్యా కిట్ అందించనున్నదని వివరించారు. ఇది ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు."మన గ్రామంలోనే ఇంత నాణ్యమైన విద్య అందుతున్నప్పుడు ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడాల్సిన అవసరం లేదు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి" అని సర్పంచ్ భరత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి.రాములు, ఉపాధ్యాయులు ఆరోగ్యమ్మ,శేషగిరి, జానకిరాణి, మంజుల, రోహిణి, రామస్వామి, వెంకట్ రాజు, రాజు, వెంకటయ్య, సుజాత, మంగమ్మ, రేణుక,స్వాన్ కోఆర్డినేటర్ దామెర ఉదయ్ కుమార్, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్ట ఉత్సవాలకు చిరుమర్తి లింగయ్యకు ఆహ్వానం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 24** మే 1వ తేదీన నార్కట్పల్లి మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించనున్న నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట ఉత్సవాలకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను ఆలయ అర్చకులు మరియు హనుమాన్ భక్తమండలి సభ్యులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు జానకిరామ శర్మ, ఉత్తర పల్లి నరసింహాచార్యులు, పసునూరి శ్రీనివాస్,పసునూరి దయాకర్, దోసపాటి రఘు,బండారు రమేష్,జనార్ధన్ రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.






# ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర

## బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు డిమాండ్.



**దేవరకొండ, ఏప్రిల్ 24, ప్రభాత వార్త :** పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు రూపొందించిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తి వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు యావత్తు విద్యా వ్యవస్థను కుదిపేసిందని అన్నారు, ఈ ఒక్క తీర్పుతో వేలాదిమంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయి అన్నారు. దశాబ్దాలుగా ఎంతో మంది విద్యార్థులకు ఆశా దీపంగా మారిన ఈ పథకం ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్నా రాష్ట్ర సర్కార్ నుంచి స్పందన కరువైందని ,ఈ పథకాన్ని కొనసాగిస్తామని ప్రకటన ఇంతవరకు రాలేదని అన్నారు.నిరుపయోగమైన వాటికి విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులకు నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేసి ప్రైవేటు కాలేజీలో వేధింపుల నుండి విద్యార్థులను రక్షించాలని ఈ సందర్భంగా రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబాలను ఆర్థిక సహాయం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన అంతటి స్వామి, సాగర్ల ఎల్లయ్యలు ఇటీవల మృతి చెందగా ఆగ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ట్రస్టు ద్వారా ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 10వేలు చొప్పున పంపించిన రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్టు సభ్యులు బాధిత కుటుంబాలకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, వార్డు సభ్యులు గంగాపురం రాము, మేడబోయిన స్వాతి శ్రీను, కురుపటి లింగయ్య, అనంతల శంకర్, మర్రి రమేష్, బోయ స్వామి, అంతటి వెంకన్న, రూపని శ్రీశైలం, పాకాల బాలరాజు, జహంగీర్, వసుకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జాలలో పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

**రాజాపేట ఏప్రిల్ 24 ప్రభాతవార్త** రాజాపేట మండలం కొత్తజాల గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా సర్పంచ్ లావణ్య ధర్మేందర్ సింగ్ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. స్వచ్ఛత, పరిశుభ్రత గురించి గ్రామస్తులకు వివరించి, సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ మమత, ఉప సర్పంచ్ ఠాకూర్ ధన్ రాజ్ సింగ్, వార్డ్ సభ్యులు కాకాల్ల భాగ్య ఐలయ్య, మొగిలి చంద్రయ్య, కాయితి వందన వెంకట్ రెడ్డి, చెప్యాల రామయ్య, అంగన్వాడి టీచర్ కొత్త ఇంద్ర, ఆశా వర్కర్ లత గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలు పటాపంచలు

**తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయస్థాయిలో నిలబెట్టిన ఘనత కేసీఆర్‌దే**

**బీబీనగర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:**

హైకోర్టు తీర్పుతో కాలేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు పటాపంచలయ్యాయని మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పై కక్షతోనే మేడిగడ్డ పగుళ్లపై రాద్ధాంతం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ తీర్పు చెంపపెట్టు లాంటిదని అభివర్ణించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన జీవనధార కాలేశ్వరం ప్రాజెక్టు పై కుట్రపూరితంగా వ్యవహరించినప్పటికీ కాలేశ్వరం పై వేసిన ఘోష్ కమిషన్ నివేదికకు చట్టబద్ధత లేదని, కేసీఆర్ హరీష్ రావు లపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తీర్పు ఇవ్వడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. కేసీఆర్ దూర దృష్టితో కాలేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పాతియస్థాయిలో నిలబెట్టిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ భాగంగా మేడి గడ్డ, అన్నారం, సుందిళ్ల కాదని ఎల్లంపల్లి, నందిమేడారం, ఎల్ఎండీ, మిడ్ మానేరు, వరదకాలువ, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ తోపాటు వందకుపైగా కాంపో నెట్స్ ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో మేడిగడ్డ ఒకటని ఈ బ్యారేజీ నిర్మాణానికి రూ. 4 వేల కోట్లు వ్యయమైందని పేర్కొన్నారు. ఈ బ్యారేజీలో కేవలం రెండు పిల్లర్లకు ఇసుక సాంద్రతతో పాటు సాంకేతిక సమ స్యలతో క్రాక్ వచ్చిందని చెప్పారు. దీని మరమ్మతుకు



రూ.400 కోట్లు ఖర్చు అవుతుందని, ఆ ఖర్చు సైతం ఎల్ అండ్ టీ సంస్థనే భరిస్తామని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం మరమ్మతులు చేయించలేదని ఆగ్రహం వ్యక్తంచే శారు. మరమ్మతులకు ముందుకొచ్చిన ఎల్అండ్ టి ని బెదిరించారని ఆయన ఆరోపించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రి పోర్టు వచ్చి సంవ త్సరం గడిచినా సాయిల్ టెస్ట్ చేయలేదని మండిపడ్డారు. గత పదేండ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో నంబర్వన్ గా నిలిపితే రెండున్నరేండ్ల రేవంత్ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పోతున్నదని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి పోవాలి కేసీఆర్ రావాలి.. బీఆర్ఎస్ రావాలి కాంగ్రెస్ పోవాలి అని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని తెలిపారు. మేరు పర్వతం లాంటి కేసీఆర్ పై ఉమ్మేస్తే తిరిగి కాంగ్రెస్ పైనే పడిందని దెప్పి పొడిచారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి నాయకులు గాదె నరేందర్ రెడ్డి,మల్ల గారి శ్రీనివాస్ గుప్తా, పిట్టల అశోక్, కొంతం లింగయ్య, మంచాల అనిల్ కుమార్, దేవరుప్పుల పృథ్వి, గుంటుపల్లి లక్ష్మీ మ్నారాయణ, దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలు బహిర్గతం

**మోత్కూర్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదికంత తప్పులు తడకని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై, మాజీ మంత్రి హరీష్ రావు,ఎలాంటి చర్యలు తీసుకోకూడదని న్యాయస్థానం తీర్పు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని కాంగ్రెస్ కుట్రలు బహిర్గతమైందని మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం మోత్కూర్లో ఆర్యవైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయలేక ప్రజలను మభ్యపెట్టడానికి కమిషన్ వేశారని అన్నారు. ఇలాంటి తప్పుడు కమిషన్లు వేస్తూ టిఆర్ఎస్ నాయకత్వాన్ని వేధిస్తూ రెండున్నర సంవత్సరాలు గడిపారని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్రత వ్యతిరేకత పెరిగింది అని అన్నారు. రైతుబంధును రైతులకు చిల్లర జమా ఖర్చుల కింద ఇచ్చినట్లు ఒక్కొక్క ఎకరానికి వేయడం సిగ్గుచేటని, ఆర్టీసీని నిర్వీర్యం చేయడం, నేటి వరకు ఆరోగ్యశ్రీ కూడా సరిగా అమలు చేయకపోవడం, దళిత బంధు నిధులను దుర్వినియోగం, పండించిన పంటను మార్కెట్లో నేటి వరకు పూర్తిస్థాయిలో కొనకపోవడం, ఎన్నో అవరోధక సృష్టిస్తూ ప్రజలను అయోమయం చేస్తూ కమిషన్ల పేరా బీఆర్ఎస్ పార్టీపై కేసులపేరు ప్రజలను తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటు అని అన్నారు కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు జంగ శ్రీను మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గిరిగాని శీను రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోమల్లు మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ మాజీ సర్పంచ్ భయ్యాని పిచ్చయ్య జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్ డబ్బేటి శైలజ మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణుమూర్తి నాయకులు గుంటి దేవా కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి బశిపాక గణేష్ అన్నందాస్ విద్యాసాగర్ డాక్టర్ కోకభిక్షం సింగిల్ విండో మాజీ డైరెక్టర్స్ సామ పద్మా రెడ్డి మలిపెద్ది మల్లారెడ్డి యువజన నాయకులు మొరిగాల శీను తాటి లక్ష్మణ్ బందెల శీను పంజాలా మహేందర్ పొన్నె బోయిన మచ్చగిరి యశ్వంత్ కూరెళ్ల రమేష్ చుక్క అశోక్ దాసరి నరేష్ కాల్వల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు..

# మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి

**బీబీనగర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:**

బీబీనగర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫేమస్ ఫంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగం మనువాదం అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనువాద వ్యవస్థను కూకటివేళ్లతో సహా పెకిలించి వేయడానికి భారత రాజ్యాంగం లో సమాన హక్కులు ప్రాతినిధ్యపు హక్కులు కల్పించి ప్రజలను అభ్యుదయం వైపు నడిపిస్తే ఇటు మతతత్వపు బిజెపి పార్టీ మనువాదాన్ని అమాయక ప్రజలపై రుద్దుతూ మతకల్లోలాలు సృష్టిస్తూ ప్రజలను తిరిగి బానిసలుగా చేస్తుందని అటువంటి మనువాదానికి



వ్యతిరేకంగా పోరాటం చేయాలని, సమాన హక్కులు, భారతదేశానికి రక్షణ కల్పిస్తున్నటువంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రరెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రవణ్ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎరుకల బిక్షపతి ఎస్ డి ఉమర్ మేకల బాబు నాయకులు గాడి శ్రీనివాస్ బండారు శ్రీరాములు బండారు లింగస్వామి లోకదాస్ పవన్ తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా సర్వేను నిర్వహించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:దేశాభివృద్ధికి కీలకమైన జనగణన కార్యక్రమాన్ని ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన జనగణన రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన అనేది కేవలం గణాంకాల సేకరణ మాత్రమే కాకుండా ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది వేయే ముఖ్యమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాల వివరాలు, జనాభా గణాంకాలు, సామాజికఆర్థిక అంశాలను సమగ్రంగా నమోదు చేయాల్సిన బాధ్యత ఎన్యూమరేటర్లపై ఉందన్నారు. ఒక చిన్న తప్పిదం కూడా భవిష్యత్ ప్రణాళికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరించారు. శిక్షణలో భాగంగా ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గృహాల గుర్తింపు, కుటుంబ సభ్యుల వివరాల నమోదు, డిజిటల్ పద్ధతుల్లో డేటా నమోదు, ఫారమ్‌ల భర్తీ విధానం వంటి అంశాలను వివరించారు. ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలు, ప్రజలతో వ్యవహరించే తీరు, సందేహాల నివృత్తి విధానాలపై కూడా ప్రత్యేకంగా మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ రెండు రోజుల పాటు కొనసాగుతుందని, ఇందులో పాల్గొనే ప్రతి ఒక్కరూ శ్రద్ధగా వినడంతో పాటు ప్రాక్టికల్ అవగాహనను కూడా పొందాలని సూచించారు. ఎవరికైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి వెంటనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న విధానాలను కచ్చితంగా అమలు చేస్తేనే గణాంకాల నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియలో సమయపాలనకు కూడా ఎంతో ప్రాముఖ్యత ఉందని, నిర్దేశిత కాలవ్యవధిలో డేటా సేకరణ పూర్తిచేయాలని ఆదేశించారు. ఫీల్డ్‌లో పనిచేసే సిబ్బంది తమ భద్రత, ఆరోగ్యంపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా, సహనంతో వ్యవహరించడం ద్వారా పూర్తి సహకారం పొందవచ్చని తెలిపారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని సిబ్బందిని పర్యవేక్షి స్తూ పనులు సక్రమంగా సాగుతున్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని చెప్పారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారం కనుగొనాలని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తే జనగణన కార్యక్రమం విజయవంతమవుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఎన్యూమరేటర్లు, మాస్టర్ ట్రైనర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు




# హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ

**మోతె, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



మండల పరిధిలోని మామిల్లగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో శుక్రవారం హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను చిన్నారులకు పంపిణీ చేశారు. 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిందు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొరివి నాగమణి, హెల్త్ అసిస్టెంట్ విష్ణు, ఏఎన్ఎం ఫానిజ తదితరులు పాల్గొన్నారు

మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి

బీబీనగర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:



బీబీనగర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫేమస్ ఫంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగం మనువాదం అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనువాద వ్యవస్థను కూకటివేళ్లతో సహా పెకిలించి వేయడానికి భారత రాజ్యాంగం లో సమాన హక్కులు ప్రాతినిధ్యపు హక్కులు కల్పించి ప్రజలను అభ్యుదయం వైపు నడిపిస్తే ఇటు మతతత్వపు బిజెపి పార్టీ మనువాదాన్ని అమాయక ప్రజలపై రుద్దుతూ మతకల్లోలాలు సృష్టిస్తూ ప్రజలను తిరిగి బానిసలుగా చేస్తుందని అటువంటి మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని, సమాన హక్కులు, భారతదేశానికి రక్షణ కల్పిస్తున్నటువంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రరెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రవణ్ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎరుకల బిక్షపతి ఎస్ డి ఉమర్ మేకల బాబు నాయకులు గాడి శ్రీనివాస్ బండారు శ్రీరాములు బండారు లింగస్వామి లోకదాస్ పవన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాధ భీమా చెక్కు అందచేత

**మాడుగులపల్లి, ఏప్రిల్ 24ప్రభాతవార్త**

ప్రమాద భీమా కుటుంబ సభ్యుల జీవితానికి భరోసాగా నిలుస్తుందని, ప్రతి ఖాతాదారుడు ఇన్సూరెన్స్ పాలసి చేసు కోవాలని, కుటుంబ సభ్యులలో ఏదేని అనుకోని ప్రమాదం సంబవించినపుడు, ఇన్సూరెన్స్ ఆ కుటుంబానికి భరోసాగా నిలుస్తుందని, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ విజయ్ భాస్కర్ అన్నారు. ఇటీవల మండలంలోని ఆగమోత్కూర్ గ్రామానికి చెందిన ముక్కామాల సైదులు ప్రమాదవాశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందగా,ఏస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్, ప్రమాద భీమా కింద 20 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆగమోత్కూర్ బ్రాంచ్ ఆవరణలో,ఏస్బిఐ రీజినల్ మేనేజర్ విజయ్ భాస్కర్ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులైన నామిని, ముక్కామాల లింగయ్యకు,



అందచేసినట్లు,తెలంగాణ గ్రామీన బ్యాంక్ ఆగమోత్కూర్ బ్రాంచ్ మేనేజర్ షేక్ హుస్సేన్ తెలిపారు.కార్యక్రమం లో ఏస్బిఐ బిడిఎం సురేష్, తెలంగాణ గ్రామీన బ్యాంక్ సిబ్బంది, ఖాతా దారులు, గ్రామస్థులు తదితరులున్నారు

## ఉపాధి హామీ కూలీల బిల్లులను విడుదల చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య**

**మాడుగులపల్లి, ఏప్రిల్ 24ప్రభాత వార్త**

జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, దేశంలో 35 కోట్ల మంది వ్యవసాయ కూలీలకు జీవనాధారమైన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులు తగ్గించుకుంటూ వస్తుందని, దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో కూలి పనులు దొరకక తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వ్యవసాయ కూలీలు రైతులు నెట్టబడుతున్నారనీ తెలియజేశారు,ఈ తప్పుడు విధానాలను రద్దుచేసి శ్రామిక. రైతు. వ్యవసాయ కార్మికులకు ఉపయోగపడే చట్టాలను చేయాలని. జి రామ్ జి బిల్లు రద్దు చేయలని,పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పనిని కల్పించాలని,కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు,నల్ల చట్టలకు వ్యతిరేకంగా ,మే 15వ తారీఖున కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గండమల్ల రాములు, రేమిడాల పరశురాములు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



మల్ల మహేష్, సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, సీఐటీయూ జిల్లా నాయకులు రొంటి శీను,సంఘం మండల అధ్యక్షుడు వెంకటాచారి. వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు కట్ట లింగారెడ్డి,కార్యదర్శి జూకూరి విజయ ఉపాధి కూలీల సంఘం గ్రామ నాయకులు కట్టా స్వాతి, సరిత నీలం లింగయ్య తదితరులున్నారు.

## యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్స

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24. ప్రభాతవార్త:.**

వైద్యరంగంలో ఆధునిక సాంకేతిక విప్లవంతో వస్తున్న అధు నాతనమైన వైద్య పరిజ్ఞానంతో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక తన వినియోగించుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యం అని హైదరాబాద్ మలక్ పే ట యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ లలిత్ కుమార్ రెడ్డి కంతాల అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక స్వాగత్ గ్రాండ్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 40 ఏళ్ల వయసున్న నల్లగొండ జిల్లాకు చెందిన రోగి దీర్ఘకాలిక వాపు కారణంగా వచ్చే ఫ్యాంక్రియాస్ తో బాధపడుతు కడుపునొప్పి జీర్ణ సమస్యలు మధుమేహం వంటి సమస్యలు గల రోగికి క్రానిక్ ఫ్యాంక్రియా టైటిస్ కు అత్యాధునిక ప్రేస్ శస్త్ర చికిత్సతో క్ట్రా నిక్ ఫ్యాంక్రియా టైటిస్కు శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ వ్యాధితో అనేక రకాల దీర్ఘకాలిక అసౌకర్యంతో బాధపడుతున్న రోగులను గుర్తించి ప్రే స్



ప్రొసీజర్ వంటి ఆధునిక శస్త్ర చికిత్సలు, మల్టీ డిస్నేనరీ వైద్య సేవలు కలిసి రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషి స్తాయన్నారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణ సహాయక చికిత్సతో పోస్ట్ ఆపరేటివ్ దశ సజావుగా సాగి భోగిక్రమంగా కోరుకుంటున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మార్కెటింగ్ లక్ష్మణ్ శ్రీకాంత్, హరీష్, ఏ.వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే పదవులు



**తుంగతుర్తి. ఏప్రిల్ 24. ప్రభాతవార్త**

పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని, వారికే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు దక్కుతాయని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, అబ్జర్వర్ కొండేటి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మూడు సంవత్సరాలు పాటు పని చేసిన వారికి పార్టీ పదవులు ఇవ్వడం జరుగుతుందని అధిష్టానం నిర్ణయించిందన్నారు. దీనిని కూడా సవరించి టీపీసీసీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇస్తుందన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం పేద ప్రజల సంక్షేమ కోసం పని చేస్తున్నారని, ఏర్పడిన రెండేళ్లలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, హాస్టల్లో మెస్ ఛార్జీలను పెంచడం జరిగిందన్నారు. ఎంతో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ కేసీఆర్ కుటుంబ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసుగు చెందారన్నారు. ఇప్పుడు అదే కుటుంబంలో ఆస్తుల పంపకాల పంచాయతీ జరుగుతుందన్నారు. ఒక్కొక్క నాయకుడు ఇప్పుడే పార్టీకి దూరమవుతున్నట్లు సోషల్ మీడియాలో రోజు చూస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా రంజక పాలన సాగుతుందన్నారు. ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ కష్టం వచ్చిన తనకు తెలియజేస్తే పరిష్కారం చేస్తానన్నారు. పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య,జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దరూరి యోగానంద చార్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, వివిధ మండలాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

మిర్యాలగూడ



వార్త

## గ్రీన్ నల్గొండ తమ లక్ష్యం

**కౌన్సిల్ జిల్లా చైర్పర్సన్ లీలా రెడ్డి**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24. ప్రభాతవార్త:.**



సామాజిక సేవా దృక్పథం కలిగిన తాను పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పంచభూతాల సంరక్షణతో గ్రీన్ నల్గొండ సాధనే తమ లక్ష్యమని నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ జిల్లా చైర్ పర్సన్ బొమ్మిరెడ్డి లీలా రెడ్డి అన్నారు. కౌన్సిల్ జిల్లా చైర్ పర్సన్ గా నియమితులైన ఆమె స్థానికంగా మాట్లాడుతూ ఖిఖిప్రకృతిని కాపాడండి భవిష్యత్తును రక్షించండిఖిఖి అనే ప్రాతిపదికన నీటి, పరిశ్రమల కాలుష్య నియంత్రణతో పాటు గాలి కాలుష్యాన్ని తగ్గించి పారిశ్రామిక రంగాల నుండి వెలువడే పలు రకాల కాలుష్యాన్ని తగ్గించేందుకు ఫ్యాక్టరీ యాజమాన్యాలతో చర్చలు జరుపుతామన్నారు. జిల్లాలో పది లక్షల మొక్కల పెంపు లక్ష్యంగా గ్రామాలలో కాలుష్యం లేని జీవన విధానం ఏర్పడేలా పనిచేస్తానన్నారు. తన నియమాకానికి సహకరించిన ఉభయ తెలుగు రాష్ట్రాల నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్స్ జనతా రామ్, అంబటి నవకుమార్, వైస్ చైర్మన్ సతీష్ వంగల, ఫుడ్ కమిషన్ మెంబర్ యస్. నాగయ్యలతో పాటు కౌన్సిల్ జాతీయ చైర్మన్ రాహుల్ ద్వి వేది కృతజ్ఞతలు తెలిపారు

## మానవ హక్కుల పరిరక్షణకి పాటు పడాలి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

హ్యూమన్ రైట్స్ సంస్థ కార్యకర్తలు మానవ హక్కుల పరిరక్షణకి పాటు పడాలని సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మానవ హక్కులు, చట్టాలు, రాజ్యాంగపరిరక్షణ, మహిళల సంరక్షణ పై ప్రజలకు అవగహన కల్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం మిర్యాలగూడ మండల హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడిగా శ్రవణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా సుందరయ్య, జనరల్ సెక్రెటరీగా గణేష్, జాయింట్ సెక్రెటరీగా హనుమంతు సభ్యులుగా లింగయ్య, సైదయ్యలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు కుంభం మహేష్ కుమార్ గౌడ్, మహంకాళి మల్లేష్, జోగు శ్రీనివాస్, నర్కుటి రామరాజు. చిలుకూరు మండలం ప్రెసిడెంట్ గోపిచంద్. కోదాడ నియోజకవర్గం కుమారస్వామి. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విష్ణు(కోటేశ్వరరావు) జయంతి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ దివంగత కుర్ర విష్ణు(కోటేశ్వరరావు) జయంతి వేడుకలు శుక్రవారం మిర్యాలగూడ లో ఘనంగా నిర్వహించారు. బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించిన నాయకులు అనంతరం పట్టణంలో ఏరియా ఆసుపత్రిలో రోగులు వారి సహాయకులకు అల్పాహారం పండ్లు బ్రెడ్ లు పంచారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీల్స్ అన్ వీల్స్ 1135 వ రోజు కు చేరుకోగా సిరిసినగండ్ల శ్రీకాంత్ చారి, కొండల్ గౌడ్, ఐలా వెంకన్న, తుమ్మల ఫణి కుమార్ చౌదరి, కాతోజు వినోద్, శ్రీనివాస్ యాదవ్,క్లబ్ సభ్యులు డాక్టర్ రాజు, కోలా సైదులు, లింగయ్య, రాంబాబు పాల్గొన్నారు.



# ఘోష్ కమిషన్ కాదు పిసిసి కమిషన్

## రాపోలు నవీన్ కుమార్



**నేరేడుచర్ల ఏప్రిల్ 24 ప్రభాతవార్త** కాలేశ్వరం ప్రాజెక్టు పై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ నియమించిన కమిషన్ ఘోష్ కమిషన్ కాదని పిసిసి కమిషన్ అని బిఆర్ యస్ హుజుర్ నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విమర్శించారు ఆయన శుక్రవారం నేరేడుచర్ల లోమాట్లాడుతు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అన్నీ రంగాలలో అడుగడుగున వివక్షకు గురై ఎడారిగా మారిన తెలంగాణ ప్రాంతాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుతో సస్యాశ్యామలం చేసిన మహా నేత బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ అని అన్నారు ,తెలంగాణ రాష్ట్రాన్ని సస్యాశ్యామలం చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కేసీఆర్ ని అవమానించేందుకు, అబాసుపాలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పీసీ ఘోష్ కమిషన్ పేరుతో దొంగ కమిషన్లను వేసి కెసిఆర్ ను, హరీష్ రావు ను అధికారులను ఇబ్బందులకు గురిచేయడం తప్పా ఆ నివేదికలో ఎటువంటి వాస్తవం లేదని అన్నారు ఈ విషయాన్ని పదే, పదే బిఆర్ ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేసిన విషయాన్నె హైకోర్ట్ కూడా తమ తీర్పుతో స్పష్టం చేసిందని పేర్కొన్నారు, ఈ తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ కక్షయ పూరిత రాజకీయాలకు చెంపపెట్టన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల పేరుతో చిల్లర రాజకీయాలు చేయడం మానుకొని ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి పై దృష్టి సారించాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు రామ్ సైదులు యువజన నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్ షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం నిల్వతో రైతులకు అధిక లాభాలు

## డాక్టర్ ఏ మరియా దాస్



**గరిడేపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** రైతులు పండించిన ధాన్యాన్ని గిడ్డంగులలో నిల్వ చేసుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ తెలిపారు. మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రంలో శుక్రవారం వేర్ హౌసింగ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ యాక్ట్, నెగోషియబుల్ వేర్ హౌస్ ల పై రైతులు, వ్యాపారులు, పప్పు మిల్లు యజమానులకు నిర్వహించిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నెగోషియబుల్ వేరే హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి దాని ద్వారా రైతులు ఎలాంటి లబ్ధి పొందవచ్చు అనే అంశాలను ఆయన వివరించారు. పంట పొలంలో ఎలుకల యాజమాన్యంపై క్లుప్తంగా తెలిపారు. రైతులు ధాన్యం నిల్వ చేసినప్పుడు తగిన జాగ్రత్తలు ఆహార ధాన్యాలను రక్షించుకోవచ్చు అన్నారు. సరైన జాగ్రత్తలు పాటించకుంటే 10 నుంచి 30 వరకు ధాన్యం చెడపురుగులు, ఎలకల వల్ల నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ధాన్యం నిల్వపై రైతులు ప్రతి ఒక్కరు సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ధాన్యం నిల్వ ఉంచే సమయంలో ఉపయోగించే హెర్మెట్రిక్ బ్యాగుల ఉపయోగలపై ఆయన రైతులకు వివరించారు. కె.వి.కె సత్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానంతో పాటు ఆ రిసిప్ట్ ద్వారా గోదాములు నిల్వ చేసుకోవడమే కాకుండా నిల్వ చేసిన ధాన్యానికి రుణ సదుపాయం తీసుకునే అవకాశం కూడా రైతులకు ఉంటుందని తెలిపారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, ఏ కిరణ్, అక్షిత సాయి, సుగంధి తో పాటు వివిధ గ్రామాలకు చెందిన 50 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతిలో యార శ్రీనివాస్ రెడ్డి, అనుచరుల చేరిక

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ నియోజక వర్గం మఠంపల్లికి చెంది న వ్యాపారవేత్త యారా శ్రీనివాసరె డ్డి తో పాటు ఆయన అనుచరులు 30 మంది నూతనంగా పార్టీ పెడు తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవితక్కకు శుక్ర వారం మద్దతు తెలిపి తెలంగాణ జాగృతి లో చేరారు. ఉద్యమ నా యకురాలు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికీ జాగృతి కండువాలను కప్పి ఆహ్వానం పలికారు. ఈ సంద ర్భంగా కల్వకుంట్ల కవితక్క మాట్లా డుతూ సర్వోదయ తెలంగాణ, ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన వారి ఆశయాల సాధన కోసం ఈ నెల 25 న నూతన పార్టీ ప్రకటన ఆవిర్భావ సభను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలి పారు. హుజూర్ నగర్ నియోజక వర్గంలో నూతన



పార్టీ ఆవిర్భావం తర్వాత పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో జాగృతి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్, జిల్లా అధ్యక్షురాలు ఎస్.కృష్ణవేణి జిల్లా ప్రధాన కార్యదర్శి కె గోవర్ధన్, విక్రాంత్ రెడ్డి, ధరావత్ లక్ష్మణ్ తది తరులు పాల్గొనగా ఎర్ర శ్రీనివాసరె డ్డి తో పాటు పార్టీలో చేరిన వారిలో ఎస్ కే.హమీద్, నవీన్, అచ్చిరెడ్డి మాధవరెడ్డి, లాజర్,కే శివారెడ్డి కనకారెడ్డి, రాజీవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

# గ్రామ పంచాయితీల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

**చింతలపాలెం ( ప్రభాత వార్త ) ఏప్రిల్ 24:**



గ్రామ పంచాయితీల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం అని ఉప సర్పంచ్ మెడిశెట్టి నరసింహారావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడి మల్కాపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో పలువురు మాట్లాడుతూ గ్రామ పంచాయితీల అభివృద్ధికి గ్రామాల్లో ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, నాయకులు, గ్రామ పెద్దలు, అంగన్ వాడి, గ్రామ సిబ్బంది, ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి సన్మానం

**నేరేడుచర్ల ఏప్రిల్ 24 ప్రభాతవార్త** రోడ్డు భద్రత వారోత్స వాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిరంతరము శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ తోపాటు పోలీస్ సిబ్బందిని శుక్రవారం సాయంత్రం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి కార్యదర్శి చెరుకు రాము కోశాధికారిచారగుండ్ల వెంకటేశ్వర్లు మాజీ డిస్టిక్ ఇన్చార్జి లుకంది బండ శ్రీనివాసరావు కొత్త లక్ష్మణ్ వాసవి క్లబ్ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి వెంకటేశ్వర్లు (పివిటి ) మాజీ వాసవి క్లబ్ అధ్యక్షుడు ఊటుకూరినటరాజ్ సభ్యులు పోతగంటి సత్యం చందా కిషన్ తడకమళ్ళ పరమేశం చక్క లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు






# జానలదిన్నలో నీటి ఎద్దడిని నివారించండి

**నేరేడుచర్ల ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



జానలదిన్నె గ్రామములో ప్రస్తుత వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త తక్కెళ్ళపల్లి నాగార్జున గ్రామ కార్యదర్శి వర్య నాయక్ ఇచ్చిన వినతి పత్రంలో కోరారు, మొదటి వార్డ్ లో నీటి కొరతా ఉన్నందున వెంటనే స్పందించి నీటి సమస్యని పరిష్కరించాలని వృధాగా పడిఉన్న బోరింగ్ లను పైపులైన్లను మరమ్మత్తులు చేసి తాగునీటి కొడతను తీర్చాలని కోరారు, గ్రామంలో నీటి సరఫరాకు ఏర్పాటుచేసిన అన్ని బోర్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని కోరారు

# ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి బాధాకరం

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 24, ప్రభాత వార్త :**



ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి చెందడం బాధాకరమని పలువురు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతికి సంతాప సూచకంగా హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభు త్వ పెన్షనర్ల సంఘం శుక్రవారం కార్యాలయంలో దివంగత శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొద్దిసేపు మోనం పాటించి సంతాపం తెలిపారు. సమ్మె చేస్తు న్న ఆర్టీసీ కార్మికులు తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడరాదని నాయకులు విజ్ఞప్తి చేశారు. నిరసనలు, ధర్నాలు తదితర కార్యక్రమాలు చేసి ప్రభు త్వం పై ఒత్తిడి తెచ్చి కోర్కెలు సాధించు కోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ టీ సి కార్మికుల పట్ల సానుకూల వైఖరి ప్రదర్శించి న్యా యమైన డిమాండ్లను కోరికలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పెన్షనర్ల సంఘం నాయకు లు కొప్పుల వీరారెడ్డి, ఎం ఎస్ ఎన్ రాజు, కే లక్ష్మయ్య, వేముల శ్వర్లు, ఎల్ సత్యనారాయణ ,పి ఎల్ ఎన్ రెడ్డి, పి గురవయ్య, చారి, ఉషా, రవి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

**మేళ్ళచెరువు ఏప్రియల్ 24ప్రభాతవా ర్త**

స్థానిక శ్రీదుర్గాదేవి, శ్రీఇష్టకామేశ్వరీ సమేతశ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయాలలో శుక్రవారం సంధర్భముగా అమ్మవార్లకు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమా లలో పెండ్లి లచ్చయ్య, నాగేళ్ళ శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయ శర్మ, భాణు కిరణ్శర్మ, సాయిమహేశశర్మ, సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారుల నుండి దేవాలయ భూములను కాపాడండి



**యాదగిరిగుట్ట ఎప్పుడు 24 (ప్రభాతవార్త ):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం దేవాల య భూములను ఆక్రమణదా రుల నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని యాదగిరిగుట్ట పట్టణ బిజెపి అధ్యక్షుడు కరె ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన యాద గిరిగుట్ట లోని సింహ ద్వారా నికి ఎదురుగా ఉన్న దేవా లయ భూమిలో కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రి షెడ్డు వేసి ఆక్రమణకు ప్రయత్నిం చారని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని దేవస్థానం అధికారులు, మున్సిపల్ అధికారులను అడిగిన తమకు తెలియదని సమాధానం ఇచ్చారని ఆయన అన్నారు. దేవాలయ భూములను రక్షించాల్సిన అధికారులే తమకు తెలియదని చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం అవుతుంటే కాపాడాల్సిన అధికారులే తమకు తెలియ దని నిర్లక్ష్యంగా మాట్లాడటం తగదని ఆయన అన్నారు. ఇలా దేవాలయ భూములను ఆక్రమణ చేసే వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేసి దేవాలయ భూములను కాపాడుతామని ఆయన హెచ్చరించారు.




## డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి సంతాపంగా కార్మికుల నిరసన ర్యాలీ

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 24 (ప్రభాతవార్త ):**



ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి సంతాపంగా యాదగిరిగుట్టలో శుక్రవారం ఆర్టీసీ కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టి మౌనప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కార్మికుల ప్రాణాలు తీయడం తగదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మొండివైఖరి విడనాడి జేఏసీ నేతలను చర్చలకు పిలిచి కార్మికుల డిమాండ్లను ఒప్పుకోవాలని అన్నారు. అంతకుముందు ఆర్టీసీ కార్మికులు ఆర్టీసీ బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం మీదుగా డిపో వరకు నిరసన ర్యాలీ చేపట్టి శ్రద్ధాంజలి ఘటించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచానికే దిక్సూచి: బి ఆర్ ఎస్

**ఆలేరు, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):**



కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచానికే దిక్సూచి అని, ప్రాజెక్టుపై ఉద్దేశ పూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేష్ ఆరోపించారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేవలం మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియకుండా అసత్యాలు ప్రచారం చేస్తూ లక్ష కోట్లు అంటూ అబద్ధాలు మాట్లాడితే ప్రజలు నమ్మరన్నారు. పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టులాంటిదని, ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా పాలన సాగించిన కేసీఆర్‌పై విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజల్లో కేసీఆర్‌కు మంచి ఆదరణ ఉందని తెలిపారు. ప్రజాపాలనను గాలికి వదిలేసి కేవలం బీఆర్ఎస్‌ను కట్టడి చేయాలనుకోవడం సాధ్యం కాదన్నారు. కేసీఆర్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, సీఎం రేవంత్రెడ్డిని ప్రజలు నమ్మడం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే కాళేశ్వరం నుంచి వచ్చే నీటిని మల్లన్న సాగర్‌కు తీసుకువచ్చి వాగులో వదిలిపెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టంగుటూరు గ్రామ సర్పంచ్ జుకంటి అనిల్, మాజి పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి, మాజి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మాజి కౌన్సిలర్ బేతి రాములు, మండలం సెక్రటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య, బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు మామిడాల భాను, మాజి సర్పంచ్ కోటగిరి పాండరి, ఎండీ ఫయాజ్, పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం ఐదు కోట్ల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

### టీ ఆర్ పి జిల్లా అధ్యక్షులు నర్సింహులు



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 24 (ప్రభాతవార్త ):** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం ..5 కోట్ల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తూ, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు కుమిరిశెట్టి నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే శంకర్ గౌడ్ మృతి చెందాడని ఆయన అన్నారు. ఆర్టీసీ జేఏసీ నాయకులు కోరుతున్న 32 డిమాండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగమేనని ఆయన అన్నారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తి మద్దతు తెలిపి భారీ ర్యాలీ నిర్వహించారు. యాదగిరి గుట్ట బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న బిక్కు నాయక్ ,జిల్లా నాయకులు మల్లేశం, మోత్కుపల్లి రఘు, పాంగల కిష్టయ్య, సుంకరి బాలరాజ్, పనగట్ల సుభాష్ ,కోడూరు కొమురయ్య, చంద్రమోళి, కోడూరు ఆంజనేయులు, రాజనర్సయ్య ,ఇటుక పల్లి శంకర్, గంధం నాగరాజు, బాలకృష్ణ, దత్తాయపల్లి వెంకటయ్య, బస్సీ నాయక్ ,నవీన్ నాయక్, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ ఆలేరు టౌన్ ప్రెసిడెంట్ చెక్క రవి, వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్ పాల్గొన్నారు

## వేసవిలో చలివేంద్రాలు ఉపయోగకరం

**ఆలేరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**
వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని శారాజిపేట గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం ఆలేరు మండల అధ్యక్షుడు కంతి మధు తెలిపారు. శుక్రవారం శారాజిపేటలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వేసవి కాలంలో ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు, ప్రయాణికులు దప్పిక తీర్చుకునేందుకు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెండ్యాల నాగరాజు, బండ శీను, కంతి బాలరాజు, కంతి బిక్షపతి, చిలుకు ప్రశాంత్, దూడల సుమలతసంతోష్, బోదాస్ సంధ్యనర్సింహులు, పుట్టల సునీతనరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకు శ్రీశైలం, చిలుకు శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు కంతి మహేందర్, గండికోట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ సాధనాల ద్వారా సేకరిస్తున్న మొట్టమొదటి జనాభా గణన.

**ఆలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**



డిజిటల్ సాధనాల ద్వారా సేకరిస్తున్న మొట్టమొదటి జనాభా గణన ఇది అని ఆలేరు మండల సెన్సెస్ చార్జి ఆఫీసర్ మరియు తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం నాడు ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జనాభగణన రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈసారి జరిగే జనాభగణన ఎంతో ప్రత్యేకమైనది, విశిష్టమైనదని ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు తమ తమ సొంత స్మార్ట్ ఫోన్లలో ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ఉపయోగించి కుటుంబం నుండి సమాచారాన్ని సేకరిస్తారన్నారు. దీని ద్వారా దేశ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేసుకునే అవకాశం ఉందన్నారు. భారతదేశ ప్రజల ప్రయోజనం కోసం, వివిధ సంక్షేమ పథకాల ప్రణాళికల రూపకల్పన కోసం మూల సమాచారాన్ని జనాభాగణన అందిస్తుందని అన్నారు. అందువల్ల ఎన్యుమరేటర్లు కేవలం సమాచారం సేకరించడమే కాకుండా వారు ఒక జాతీయ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు దూడల వెంకటేష్, తిరుపతిరెడ్డి ఏఎస్ఓ మహేష్, భవాని, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## కోర్టు స్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

**రాజాపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త** కోర్టు స్టే తో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అయిందని, ఇప్పటి నుండి అయినా కడిగిన ముత్యం లాంటి బిఆర్ ఎస్ పార్టీపై ఆరోపణలు మానుకోవాలని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ విమర్శించారు. శుక్రవారం రాజాపేట లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్ ప్రభుత్వ కుట్రలు భగ్నం అయి హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు గట్టి చెంపపెట్టు అన్నారు. ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే ఇవ్వడంతో రాజకీయ కక్షసాధింపు చర్యకు ఎదురు దెబ్బ తగిలిందన్నారు. ఈ సమావేశం లో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జల సాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్, టిఆర్ఎస్ రాజపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ మర్ల నాగరాజు, చెరుకు కనకయ్య, మాజీ సర్పంచ్ పంబ కర్ణాకర్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉపలయ్య, నాగిర్తి గోపి, యమ్మ భాస్కర్, పాండవుల భిక్షపతి, అశోక రెడ్డి లు ఉన్నారు.



## పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి

**రాజాపేట ఏప్రిల్ 24 ప్రభాతవార్త**
రాజాపేట కు చెందిన హబ్సిగూడసీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండు రాజు తల్లి గుండు అనసూయ మృతి చెందగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం రాజు గారి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంది శ్రవణ్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు విజయ్, పేట మురళి ముదిరాజ్ ,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్, అజ్జిజ్, మలు నాయక్, వాసు నాయక్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు గొప్ప వరదాయిని

.నూతనకల్...ఏప్రిల్ 24 ప్రభాత వార్త..



కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పి సి ఘోష్ కమిషన్ నివేదిక తప్పుల తడక అని, ఈ రిపోర్టు ప్రకారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ల పైన ఎలాంటి చర్యలు తీసుకోకూడదని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం జరిగిందని, ఈ తీర్పు ప్రభుత్వానికి ఒక చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర బయటపడిందని, కెసిఆర్ , హరీష్ రావు లను బదనం చేయడానికే ఇలాంటి తప్పుడు కమిషన్లను వేసి ప్రజాధనం లూటీ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన తప్పుడు వాగ్దానాలను అమలు చేయలేక, ప్రజలను మభ్యపెట్టి కాలయాపన చేసేందుకు ఇలాంటి కమిషన్లను వేస్తుందని తెలిపారు. ఇలాంటి తప్పుడు కమిషన్లు, కేసులు వేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని వేధిస్తూ రెండున్నర ఏళ్ళు గడిపారని, ప్రజలకు చేయవలసిన న్యాయాన్ని చేయలేక, సరియైన పాలన అందించలేక తన అసమర్ధ పాలనను రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన అంతులేని వ్యతిరేకత పెరిగిందని ఎప్పుడు అవకాశం వస్తే అప్పుడు కాంగ్రెస్, బిజెపి పార్టీలను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గద్దెనెక్కడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరతుడని, రైతులందరి ముఖంలో ఆనందం నింపడం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును ఏర్పాటు చేసి కొన్ని లక్షల ఎకరాల భూమినీ సాగు చేసేందుకు వారు చేసిన కృషి గణనీయమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రైతుల పాలిట ఒక గొప్ప వరదాయని అని, ప్రాజెక్టు నిర్మాణం తర్వాతే రాష్ట్రంలో అత్యధికంగా వరి పంటను రైతులు పండిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ళ వెంకన్న, దేశపంగు మధు, మాజి సర్పంచ్ లు కొచ్చర్ల బాబు, కప్పల రామ్మూర్తి ,నాయకులు రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్, కనకటి మహేష్, బత్తుల విజయ్ కుమార్, పాల్వాయి గణేష్, వీరమల్ల యాదగిరి, బొడ్డుపల్లి సతీష్, ఇమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, జటంగి సతీష్, వార్డ్ సభ్యులు సురేందర్, మహేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని ప్రధాన సమస్యల్ని పరిష్కరించాలి

సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్



చౌటుప్పల్, ఏప్రిల్ 24 ప్రభాతవా

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గోషిక కరుణాకర్ డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ పోరు బాట కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో ఉన్నటువంటి సమస్యల్ని అధ్యయనం చేసి , ప్రధానమైనటువంటి సమస్యలు, హైవే విస్తరణలో భాగంగా బస్టాండ్ ఎదురుగా ఓపెన్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిచేసి ప్రారంభించాలని, నాగులకుంట ను పూర్తిచేసి మంచినీటితో నింపి సుందరీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని చౌటుప్పల పట్టణ మరియు లింగోజిగూడెం, లింగారెడ్డిగూడెం, తంగడిపల్లి లోని స్మశాన వాటికలను నిర్మాణం చేయాలని, మున్సిపాలిటీలోని దివిస్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించాలని, అన్ని వార్డుల్లో ఉన్నటువంటి అండర్ డ్రైనేజీ లను నిర్మించాలని, మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, భావనలపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, ఉష్కాగుల శ్రీనివాస్, తూర్పునూరి మల్లేశం, కందగట్ల ఆనంద్, గుణమోని ఐలయ్య, కృష్ణ, పాల్గొనడం జరిగింది.

# ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

కూరగాయల పెంపకం, వాణిజ్య పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి..

. ఏఐసీసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

.సూర్యాపేట, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త)



:రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని ఏఐసీసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్టార్ బంకెట్ హాల్ లో ఉద్యానవన ,పట్టు పరిశ్రమ శాఖ ఆద్వర్యంలో జరిగిన ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పండించడానికి ఒక కిలో ధాన్యానికి 2000 నుంచి 3000 లీటర్ల నీళ్లు అవసరమని, అంతేకాకుండా ప్రతిసారి వరి పండించడం వలన భూసారం కోల్పోతుందని ఎరువులు ఎక్కువగా చేయవలసి వస్తుందని దిగబడి తగ్గిపోతుందని ఆయన అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలు ఆయిల్ ఫామ్ సాగులవల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని కూరగాయల సాగు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. మనకు అవసరమైన కూరగాయలను ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు. రైతులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతులతో ఆయిల్ ఫామ్ కూరగాయల సాగు, వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని ఆయన అన్నారు. తన చిన్నతనంలో తాను తుంగతుర్తిలో ప్రతి సంవత్సరం కూడా వేసవి సెలవుల్లో తుంగతుర్తి వెళ్లేవాడినని, అక్కడ కరువు ప్రాంతం కాబట్టి ఎక్కువగా నీటి అవసరం లేని పంటలు పండించే వాళ్ళని ఆయన అన్నారు. రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు తగిన రీతిలో అవగాహన కల్పించాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, అంతేకాకుండా గిట్టుబాటు ధరలు కూడా వచ్చే విధంగా చేయాలని చెప్పారు. తాను తన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి వ్యవసాయ పరిశోధనలు చేయడానికి ఇజ్రాయిల్ దేశం వెళ్ళామని, అక్కడ ఎడారి ప్రాంతంలో కూడా వారు తక్కువ నీటితో పంటలు పండించడం చేస్తున్నారని మనం కూడా అటువంటి ఆధునిక పద్ధతులతో సాగు చేయడం నేర్చుకోవాలని ఆయన అన్నారు. రైతులు పాడి పరిశ్రమ పై దృష్టి సారించాలని, 2012 నుండి తన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచనల మేరకు, తన తల్లి పేరుమీద హయత్ నగర్ లో డైరీ నడిపిస్తున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతులకు సబ్సిడీతో యంత్రాలు అందిస్తుందని కాబట్టి రైతులు డ్రిప్ ఇరిగేషన్ వైపు మొగ్గు చూపాలని చెప్పారు. కూరగాయలు సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతులను ఆయన అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, రుణమాఫి పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాసం లింగారెడ్డి , వైస్ చైర్మన్ పంతంగి మల్సూరు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, తూముల సురేష్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగయ్య, ఆయిల్ ఫిడ్ ఇన్చార్జి అలీం, కె వి కే సీనియర్ సైంటిస్ట్ నరేష్ , ఇప్కో మేనేజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త



# పిహెచ్‌సీ అర్వపల్లిని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. చంద్రశేఖర్

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త):



జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. చంద్రశేఖర్ అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి పలు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్‌సీడీ స్క్రీనింగ్‌ను మెరుగుపరచాలని, గుర్తించిన క్యాన్సర్ కేసుల వివరాలను ఎన్‌సీడీ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచి, లక్ష్యాలను చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. నగేష్ నాయక్, సూపర్వైజర్లు బిచ్చు నాయక్, ఎన్‌సీడీ సూపర్వైజర్ కృష్ణ, వీ. లలిత, ఏఎన్ఎం ఎస్. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు తగిన సదుపాయాలు కల్పించాలి

వార్త కథనానికి స్పందన

.నూతనకల్ ..ఏప్రిల్ 24 ప్రభాతవార్త.



.ఉపాధి హామీ కూలీలకు పని సమయంలో తగిన సదుపాయాలు కల్పించాలని ఎంపీడీవో సునీత అన్నారు. ఈనెల 20 తేదీన వార్తాపత్రికలో మండుటెండల్లోనే ఉపాధి హామీ పనులు అనే శీర్షికపై వచ్చిన కథనానికి స్పందించి అధికారులు శుక్రవారం మండల పరిధిలోని తాళ్లసింగారంలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి మాట్లాడారు. పని ప్రదేశంలో షెడ్, మంచినీళ్ళ ఏర్పాటు, వెజ్ సీకార్స్ కు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్స్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీరాములు, ఎఫ్ఏలు, పిఎస్, వెజ్ సికార్స్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే

చౌటుప్పల్, ఏప్రిల్ 24 ప్రభాతవా



అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటలతో మానసిక వికాసం, సృజనాత్మకత పెంపొందించే విధంగా బోధన ఉండాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. స్థానిక 9 వార్డు లోని అంగన్ వాడి కేద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీలను బలోపేతం చేస్తోందని, పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలని టీచర్లకు సూచించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న చిన్నారులకు అభినందనలు తెలిపి, ప్రశంసాపత్రాలు అందజేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. గోశిక వినయ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు

## ఏఎస్ఐ కుటుంబానికి రూ.10 లక్షల బీమా చెక్కు అందజేత

**సూర్యాపేట, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త)**

: జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తూ అకాల మరణం చెందిన ఏఎస్ఐ గోపగాని సత్యనారాయణ కుటుంబానికి రూ.10 లక్షల బీమా చెక్కును శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఎస్పీ నరసింహ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా పోలీసు సిబ్బందికి అందిస్తున్న ప్రత్యేక వేతన ప్యాకేజీ ఖాతా బీమా పథకం కింద ఈ మొత్తం మంజూరైందని తెలిపారు. ఈ పథకం ద్వారా విధుల్లో ఉన్న సమయంలో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు రూ.10 లక్షల వరకు బీమా సాయం అందుతుందన్నారు.ఈ బీమా పథకం పోలీసు కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని తెలిపారు.సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని,



ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు సిబ్బంది తమ వేతన ఖాతాలను ఈ ప్రత్యేక ప్యాకేజీ ఖాతాలుగా మార్చుకోవాలని సూచించారు.ఈ పథకాన్ని అమలు చేస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కార్యాలయ అధికారి మంజు భార్గవి, ప్రత్యేక శాఖ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంఘం అధ్యక్షుడు ఎస్ఐ రామచందర్ గౌడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు మోహన్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత.**

**సూర్యాపేట, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త)**

:జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 20252026 కార్యక్రమములో సూర్యాపేట మున్సిపాలిటీ పాల్గొనటం జరుగుతుందని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు.శుక్రవారం ఆమె నివాసంలో మున్సిపల్ శానిటేషన్, టౌన్ ప్లానింగ్,మెప్మా, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తో స్వచ్ఛ సర్వేక్షన్ పై రివ్యూ సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శమూల ప్రకారం నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమములో ప్రజలను గృహ,వ్యాపార, వాణిజ్య సంస్థల వారిని



భాగస్వామ్యులు అయ్యి సూర్యా పేట మున్సిపాలిటీని జాతీయ స్థాయిలో ముందుంచాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపిఓ ఉయ్యాల సోమయ్య, టీఎంసీ శ్వేత,జూనియర్ అసిస్టెంట్లు ఎస్. ఎస్. ఆర్ ప్రసాద్, యాదగిరి, రంజిత్, వై. వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## రోబోటిక్ టెక్నాలజీతో పాలీ ట్రామా బాధితులకు కొత్త జీవితం

**.సూర్యాపేట, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):**

అవయవాల రోబోటిక్ టెక్నాలజీతో పాలీ ట్రామా బాధితులకు కొత్త జీవితం అందిస్తున్నామని హైద్రాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి డాక్టర్ కిరణ్ రెడ్డి బాదం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భాస్కర్ ఇన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ అధునాత లింబ్ సాల్వేజ్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ విభాగం ద్వారా అసాధ్యమనుకున్న కేసుల్లో కూడా అవయవాలును కాపాడి బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.నుజ్జునుజ్జైన శరీర భాగాలు, తెగిపోయిన అవయవాలను ఆరు గంటల లోపు ఆసుపత్రిలో జాయిన్ అయితే తిరిగి యదాస్థానంలో అమరుస్తున్నట్లు తెలిపారు. రోబోటిక్ జాయింట్ రిప్లేస్‌మెంట్ అండ్ ఎండోస్కోప్ స్పైన్ సర్జరీ రోబోటిక్ అసిస్టెండ్ జాయింట్



రిప్లేస్‌మెంట్ అందుబాటులోకి వచ్చిందన్నారు. శస్త్ర చికిత్స జరిగిన రోగులు గంటల్లోనే నడవగలుగుతారని నొప్పి తక్కువ ఉండటంతో పాటు తక్కువ సమయంలో కోలుకుంటారన్నారు. అన్ని రకాల ఇన్సురెన్స్ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని అవసరం ఉన్న రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేజర్ పరమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పీపీసీ-ఐకేపీ కేంద్రం తనిఖీ చేసిన జిల్లా సహకార అధికారి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త):**

మండలంలోని సూర్యనాయక్ తండా పీపీసీ–ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్ తహసీల్దార్ శ్రీకాంత్ తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కేంద్రంలో ధాన్యం సేకరణ, తూకం, రైతులకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి ఎలాంటి అవకతవకలు లేకుండా కొనుగోళ్లు జరగాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 2989 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు.అనంతరం తహసీల్దార్ బి. శ్రీకాంత్



మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, మధ్యవర్తులను నమ్మి నష్టపోవద్దని సూచించారు. ధాన్యం చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## ఆర్టీసీ సమ్మెకు బీఆర్ ఎస్ పూర్తి మద్దతు

**.. తక్షణమే ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరపాలి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

హక్కుల సాధన కోసం ఆర్టీసీ ఉద్యోగ సిబ్బంది చేపట్టిన సమ్మెకి బీ ఆర్ ఎస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఇస్తున్నట్లు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ బస్సు డిపో ఎదుట జేఏసీ నిర్వహించిన ధర్నాకి మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సమ్మె కారణంగా ప్రజలు కార్మికులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కార్మిక సంఘాల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేసారు. సమ్మె లో భాగంగా ఆత్మహత్య కి పాల్పడిన డ్రైవర్ శంకర్ గౌడ్ ఆశయ సాధనకు కార్మికులు ఐక్యతతో పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎండి మోసిన్ అలి, ఎం.డి. ఇలియాస్ ఖాన్, ఎం.డి. మగ్దుంపాషా, ఎం.డి. మాజీద్, పద్మశెట్టి కోటేశ్వరరావు, వస్కుల మట్టయ్య, బంటు వెంకటేశ్వర్లు, గడ్డం దీపికవిజయ్, వింజం శ్రీధర్, లావూరి సుధాకర్, తీరంశెట్టి కోటేశ్వరరావు, గంగుల బిక్షం యాదవ్, సందేశి అంజన్ రాజు, దినేష్, శ్రీనివాస్, దైవ సత్యం, ఈశ్వర చారి, సాంబశివరావు, బంటు నాగయ్య, తిరుపతిరావు, ధర్మ పాల్ రెడ్డి, మనిదీప్ , ఎండి గాయాజ్, శ్రీను, అశోక్, ఖాజా,అలీం అంజిబాబు, కనకయ్య, పల్నాటి జానకి రెడ్డి, వినోద్, శ్రీను నాయక్, మాలావత్ రవీందర్, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్, ఆర్టీసీ చైర్మన్,జి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కడియం రమేష్, కార్మికులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు






## మత్స్య కార్మికుల హక్కులను కాపాడాలి

**. తుంగతుర్తి . ఏప్రిల్ 24. ప్రభాతవార్త**



మత్స్య కార్మికుల హక్కులను కాపాడాలని మత్స్య కార్మికుల రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీనివాస్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మత్స్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన హక్కులను కాపాడాలని అన్నారు మత్స్య కార్మికుల జీవనోపాధి కోసం చెరువులలో చేపలను పెంపకం చేసుకుని జీవిస్తున్నారని అన్నారు గ్రామాలలో ఉన్న చెరువులకు సొసైటీ ద్వారా మత్స్య కార్మికులకు హక్కులను కల్పిస్తున్నారని అన్నారు ఆ హక్కులను ప్రభుత్వ అధికారులు కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు యాదగిరి, స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా,వీరభద్రం ,నాగరాజు ,వెంకన్న ,రమేష్ ,రాములు ,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుచ్చర్ల సత్యనారాయణను పరామర్శ.



**సూర్యాపేట, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త)**

: జలసాధన సమితి వ్యవస్థాపకుడు, ప్రముఖ సామాజికవేత్త దుచ్చర్ల సత్యనారాయణపై మోతె మండలం రాఘవాపురం గ్రామ పరిధిలోని ఆయనకు చెందిన 70 ఎకరాల చిట్టడవిలో గొర్రెల కాపరులు గురువారం దాడి చేసిన విషయం తెలిసిందే. దాడిలో గాయపడిన సత్యనారాయణ ప్రస్తుతం సూర్యాపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని అత్యవసర చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్నారు. ఆయనను శుక్రవారం ఉదయం తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేష్ నాయక్ పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా, గోదావరి నదుల నీటి వాటాలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై జలసాధన సమితి ద్వారా నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం తదితర జిల్లాల్లో పాదయాత్రలు నిర్వహించి, ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, తెలంగాణ ఉద్యమానికి బలమైన పునాది వేసిన సత్యనారాయణపై దాడి జరగడం బాధాకరమని అన్నారు. తన కష్టంతో అభివృద్ధి చేసిన మానవ నిర్మిత అరణ్యంలో గొర్రెల మేపడం నిలిపివేయాలని చెప్పినందుకే కాపరులు దాడికి పాల్పడటం ఖండనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి పదవిలో ఉన్న సమయంలో నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ బాధితుల సమస్యలను ప్రధాని కార్యాలయంలోనే ప్రతిపాదించి, నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన సామాజికవేత్తపై దాడి జరగడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు

# గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలి

**మేళ్ళచెరువు ఏప్రియల్24 ప్రభాతవార్త**

మండలములోని మేళ్ళచెరువు, వెంకట్రామాపురం, యర్రగట్టుతండా, వేపుల మాధారం, వెల్లటూరు, హేమ్లాతండ, జగ్గుతండ, కప్పలకుంట కుంటతండ, దుబ్బతండ, కందిబండ, నల్లబండగూడెం మంగళికుంటతండ, రేవూరు, రామాపురం, యతిరాజాపురంతండ, రామాంజనేయతండ గ్రామ పంచా యితీ కార్యాలయాలలో శుక్రవారం జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా గ్రామసభలు జరిగాయి. ఈ సభలలో యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్అలీ మాట్లాడుతూ మండలములోని అన్ని గ్రామాలు, అన్ని విధాలుగా అభివృద్ధిచెందాలని కోరారు. పారిశుద్ధం, పరిశుభ్రత, త్రాగునీరు, వీధిలైట్లు, ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మాణం, ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి సుధీర్ఘముగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధగా ఉంటానని దీనికోసం సమయం కేటాయిస్తానని ప్రజలలో పరిశుభ్రత గురించి ప్రచారం చేస్తానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు వాడే విధంగా బహిరంగ మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్లు వాడే విధంగా అవగాహన కల్పిస్తానని పురవీధులలో చెత్తాచెదారం వేయకూండా ఉంటానని మన పురవీధులను పరిశుభ్రంగా ఉంచుతానని ప్రచారంచేస్తానని నీటివాడకంలో వృధాకాకుండా వినియోగిస్తానని, వర్షపు నీటిని,వాడకం నీటిని ఇంకుడుగుంటలను మళ్ళించే విధంగా భూగర్భజలనిధి వెంచేలా శ్రద్ధతీసుకుంటానని ప్రజలలో ప్రచారం చేస్తానని స్వచ్ఛా భారత్ మిషన్



పురవీధులు గ్రామపరిశుభ్రత గురించి ప్రచారం చేస్తానని అందరిచేత ప్రభుత్వము తరపున ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్లు పద్మావతి శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, వీరారెడ్డి, కనకయ్య, భవానీ, అరుణారమేష్నాయక్, మంజుల, శ్రీనివాసనాయక్, సైదా, త్రివేణిగోపిరెడ్డి, గోపికృష్ణ, నాగమణి, గురవయ్యయాదవ్, నాగుల్మీరా, స్వామి, సైదమ్మ, కార్య దర్శులు అబ్దుల్ ఫరీద్, పవన్కుమార్, మోషిన్, గురవారెడ్డి, ఉపేంధర్, వీరబాబు, నాగేంద్ర బాబు, రశీదు, రామకృష్ణ, సునీత, వెంక టేశ్వర్లు, శ్యామ్కుమార్, దీప్తి, రాజశేఖర్రెడ్డితో పాటు అన్నిశాఖల అది కారులు, ప్రభుత్వ సిబ్బంది, ఉపసర్పంచులు, వార్డుసభ్యులు, గ్రామపెద్దలు, అన్నిపార్టీల నాయకులు, అధికసంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో దర్శనమిచ్చిన విజయదుర్గ

**నేరేడుచర్ల ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో శుక్రవారం అమ్మవారు విశేష అలం కరణలో దర్శనమిచ్చారు, ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసా చార్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని పూల మాలలతో వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు, ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మ వారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించు కున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు

## అంగన్వాడీ చిన్నారులకు ఉచితంగా యూనీఫామ్ పంపిణీ

**మేళ్ళచెరువుఏప్రియల్ 24ప్రభాతవార్త**



స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయములో శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల చిన్నారులందరికీ ఉచితముగా యూనీఫామ్ (ఏకరూపదుస్తులు) లను అందచేసారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ బచ్చు పద్మావతీ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ నూకల రాజేంధర్రెడ్డి, యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్ అలీ, ఉపసర్పంచ్ పసుపులేటి నాగమణినాగేశ్వరరావు, కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్ తో పాటు వార్డులసభ్యులు, అంగన్వాడీల టీచర్లు, ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ

**హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరహా లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లకు కుంకుమ పూజ కార్యక్రమం తదుపరి గోపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు లింగం బాబు, సత్యవతి దంపతులు ,జూలకంటి ఉపేందర్, మమత దంపతులు సహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యా నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, నర్సయ్య,వీరస్వామి, వెంకటేశ్వర్లు,సత్యనారాయణ, లక్ష్మి, పుష్ప, అరుణమ్మ, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్,వై రమేష్, వై ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**తుర్కపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచుల అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ కార్యక్రమాలను నిర్వహించారు. మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం స్ఫూర్తితో 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు బలం చేకూరిందని ,ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ,స్వేచ్ఛతకు, పారదర్శక పాలనకు కట్టుబడి ఉంటామని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ,మహిళలు, యువకులు, గ్రామ సిబ్బంది తో కలిసి ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**



హుజూర్నగర్ పట్టణానికి చెందిన వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల రాఘవేంద్ర సూపర్ మార్కెట్ ముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవా ల్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం తో హర్షం వ్యక్తం చేసి స్వాగతిస్తూ సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలా భిషేకం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాస వి అమ్మవారి జయంతిని అధికా రికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఆర్యవైశ్యుల తరపు న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలు పుతున్నామన్నారు. ఈ కార్య క్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్య దర్శి ఉప్పల వెంకటేశ్వర్లు కోశాధి కారి కాలంగి నరసింహారావు జెడ్ సి కె పాపారావు, వనిత క్లబ్ జెడ్ సి పో లిశెట్టి ఝాన్సీ వెంకటేశ్వర్లు వనిత క్లబ్ అధ్యక్షురాలు పెనుగొండ రాజ్య లక్ష్మి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల మాధవ్ కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి విజయ లక్ష్మి, కార్యవర్గ సభ్యులు చేపూరి అనంత రాములు బూరుగు శ్రీనివాస్ అమర వాది ఆంజనేయులు, మధు, హరీ ష్ కందిబండ శేఖర్, దోర్నాల దయా కర్, మురళి, గెల్లా కొండలరావు, చంద్రశేఖర్ మట్టపల్లి శ్రీమన్నారా యణ, ఒరుగంటి నాగేశ్వరరావు, రామ్మూర్తి, గెల్లి పురుషోత్తం, బోనా ల శ్రీనివాస్ బొగ్గవరపు రాధ తదిత రులు పాల్గొన్నారు

## హమాలీలకు ,రైతులకు వడదెబ్బ లక్షణాలపై అవగాహన

**నేరేడుచర్ల ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులోప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యము కొనుగోలు కేంద్రము లో పనిచేస్తున్న హమాలీలకు రైతులకు ఎండల తీవ్రత దృష్ట్యా ముందస్తుగా వడదెబ్బ లక్షణాల పై హెల్త్ అసిస్టెంట్ జిఎంనర్సయ్య ఆశా కార్య కర్త జి రజితలు అవగాహన కల్పించారు,ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని ఏవిధంగా తీసుకోవాలో రైతులకు, హమాలీలకు చూపించారు , వడ దెబ్బ కారణంగా డీహైడ్రేషన్ కి గురైనా వ్యక్తిని స్థానికంగా చల్లని ప్రదేశంలో తీసుకువెళ్ళి వ్యక్తి శరీరంపై చల్లని నీటితో గుడ్డ తో తుడవడం ద్వారా కోంతమేరకు ఉపశమనం కల్పించవచ్చని , అందుబాటులో ఉన్న మజ్జిగను



కానీ గ్లాసు నీటిలో పంచదార వేసి వడదెబ్బ సోకిన వ్యక్తికి తాపాలని సూచించారు కూల్ డ్రింక్స్ లాంటి పానీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోవద్దని తెలిపారు,రానున్న రోజుల్లో 45 డిగ్రీల మేర ఎండలు పెరిగే అవకాశం ఉండటంతో ప్రయాణాలు కానీ ఇతర పనులనుఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ఉండకూడదని సూచించి జాగ్రత్తగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారుఈకార్యక్రమంలో నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాస్, సంఘ సిబ్బంది మధు రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగేష్, రైతులు పాల్గొన్నారు

## పెండింగ్ కేసుల పరిష్కారంలో న్యాయవాదులు సహకరించాలి

### రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శివరామ ప్రసాద్

**హుజుర్ నగర్ క్రైం, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** హుజూర్ నగర్ ఇంచార్జ్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా శివరామ ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదుల సహకారం అవసరమని అందుకు వారు సహకరించాలని కోరారు. న్యాయవాదులకు కోర్టులో ఎలాంటి సమస్య ఏర్పడినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. న్యాయ పీఠానికి న్యాయవాదులకు మధ్య సత్సంబంధాలు ఉండాలని అందుకు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు సహకరిస్తారనే ఆశాభావాన్ని అయన వ్యక్తం చేశారు. న్యాయవాదుల సహకారంతో కక్షిదారులకు సత్వర న్యాయాన్ని అందించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మొదట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా అదనపు న్యాయమూర్తిని ఆయన చాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆర్ వి రమణారెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, వీజీకే మూర్తి, జక్కుల నాగేశ్వరరావు, మీసాల అంజయ్య, కొట్టు సురేష్, దూలిపాల శ్రీనివాసరావు, యాదగిరి, ఏజీపీలు సురేష్ నాయక్, రేణుకా దేవి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్న మోడీ ప్రభుత్వం

**ఉపాధి లేక కూలీల వలసలు వెళుతున్న వారిని ఆదుకోవాలి**
**సిపిఎం డిమాండ్,**

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 24 ప్రభాతవార్త,**

ఉపాధి హామీ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టికర్తలాగా వ్యవహరిస్తున్నారని అలాంటి వారిని దూరంగా ఉంచడం మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ విమర్శించారు. ఈ సందర్భంగా మండలంలో కూరెళ్ల గ్రామములో ఉపాధి పనులను పనిచేస్తున్న ప్రవేశాన్ని సందర్శించి సమస్యలను ఆయన తెలుసుకున్నారు. కేవలం పనులు చేయడం లేదని మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాలలో చెరువులలో పూడిక తీయడం ,కట్ట నిర్మాణం మట్టి పనులు రహదారి నిర్మాణం, కాలువ నిర్మాణం లో ఇరువైపులా మొక్కలు నాటడం, పనులు చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో శాశ్వత ఆస్తులు పెంచుకున్నారని ఆయన పేర్కొన్నారు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకంలోపి ఎవరైనా చనిపోతే 10



లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, సమస్యల సాధన కోసం మే నెల నాలుగో తేదీన కూరెళ్ల గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సదస్సులో వ్యవసాయ కూలీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, కన్వీనర్ తుమ్మల గూడెం యాదయ్య ,గ్రామ సర్పంచ్ హనుమంతు, రమేష్, నాయకులు మరిపల్లి మల్లయ్య, వీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ యాదమ్మ, కార్మికులు నాగమణి ,రమణ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాలను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వ కుట్ర

**చౌటుప్పల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో సహకార సంఘాలను నిర్వీర్యం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కుట్ల పంతులని టిఆర్ఎస్ వై రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ ఆరోపించారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సహకార ఎన్నికలకు పోకుండా రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిలో వ్యవసాయ పరపతి సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని చూస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో రైతుల వాటా దనం ఉందని, దాని ఆధారంగానే ఓటు హక్కు కల్పించాలన్నారు. నామినేటెడ్ పద్ధతిలో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినప్పుడు వాటాదనాన్ని రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలు అంటే ఈ రోజు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు అనుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను భర్తీ చేసినట్లుగానే దీనికి కూడా పార్టీ చేస్తామని ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని అన్నారు. సహకార సంఘాలలో ప్రస్తుతం రాజకీయ జోక్యం పెరిగిపోతాయన్నారు. అందులో ఉన్నటువంటి హక్కుదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందాల్సినవి అందడం లేదన్నారు. నామినేటెడ్ చేయడం వల్ల రాజకీయ అవినీతి ఇంకా పెరిగిపోతుందని రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దమ్ము ధైర్యం ఉంటే ప్రత్యక్ష ఎన్నికల పోవాలని డిమాండ్ చేశారు

# ఘోష్ కమిషన్ నివేదిక.. కాంగ్రెస్ రాసిన స్క్రిప్ట్

**హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు**
**రాజకీయ కక్ష సాధింపులు మానుకోండి:**



**అడ్డగూడూరు, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త):**

ఘోష్ కమిషన్ నివేదిక పూర్తిగా కాంగ్రెస్ పార్టీ ముందే సిద్ధం చేసి రాసిచ్చిన రాజకీయ స్క్రిప్ట్లాంటిదేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ విమర్శించారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు నాణ్యత గుర్తించి కుంగిన పిల్లర్లను మరమ్మతులు చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డికి కాళేశ్వరం దేవుడు బుద్ధి కలిగించినందుకు ఆనందంగా ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో తుంగతుర్తి నియోజకవర్గానికి ఎండాకాలంలో కూడా సాగునీరు అందిందని గుర్తు చేశారు. పెద్ద నిర్మాణాల్లో ఒకటి రెండు పిల్లర్లు దెబ్బతినడం అసాధారణం కాదని పేర్కొంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న శ్రీశైలం సొరంగం కూలిన ఘటనను ప్రస్తావించారు. ఆ ఘటనలో మృతి చెందిన కార్మికులను ఇప్పటికీ పూర్తిగా గుర్తించలేదని విమర్శించారు.అలాగే సుంకిశాల, పోలవరం, మేడారం ప్రాంతాల్లో జరిగిన నిర్మాణ లోపాలపై ఎందుకు కమిషన్లు వేయలేదని ప్రశ్నించారు. రైతు భరోసా పథకం అమలులో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఐదు ఎకరాల వరకు సాయం అందిస్తామని ప్రకటించి, చివరకు రెండు ఎకరాలకే రైతుల ఖాతాలో చేశారని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపులను మానుకొని రైతు భరోసా పూర్తిస్థాయిలో అందించి రైతుల రుణం తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పూజారి వనజ సైదులుగౌడ్, మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, సర్పంచులు మందుల రేణుక కిరణ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోని, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు లింగాల అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, నాయకులు పరమేష్ గూడెపు, వెంపర్ల నర్సిరెడ్డి, జక్కుల రవి, జక్కుల యాదగిరి, దాసరి బాలరాజు, తోట భాస్కర్ రెడ్డి, పిల్లి గంగయ్య, పోన్నాల నవీన్ కుమార్, చిప్పలపల్లి నరేందర్,గూడెపు పరమేష్, బాలెంల బాబురావు, పయ్యావుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు

# సమర్థవంతమైన మహిళ సాధికారిక నాయకత్వంపై శిక్షణ కార్యక్రమం

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 25 ప్రభాతవార్త,**



పరిపాలన అభివృద్ధిలో మహిళా సాధికారత సామాజిక ఆర్థిక రాజకీయ సాధికార కారతకు పాదయాత్ర కుదిస్తూ పరిపాలన అభివృద్ధిలో వారి పాత్ర బలోపేతంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కానుగొంటి శ్రీశైలం పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శిక్షణలో భాగంగా నాయకత్వం నైపుణ్యాలు సమర్థత మైన నిర్ణయాలు తీసుకునే సామర్థం గ్రామ పాలనలో మహిళల భాగస్వాములు హక్కుల అవగాహన గురించి విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఈఎస్ సంస్థ సోమ నరసయ్య మాట్లాడుతూ మహిళలు సమర్థవంతమైన పాలనగా నాయకులుగా ఎరిగి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం సర్పంచ్ కొసన లక్ష్మమ్మ ,వార్డ్ మెంబర్ సుజాత, ప్రాజెక్టు కోఆర్డినేటర్ శిరీష వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు,

# నైపుణ్యంతోనే ఉపాధి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**
**యాదాద్రి భువనగిరి ,బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంక్షేమ వారోత్సవం కార్యక్రమం యువతకు ఉపాధి మార్గాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను మరోసారి రుజువు చేసింది. ఉపాధి , శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు అధికారులు, శిక్షణార్థులు, యువత భారీగా హాజరయ్యారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఏ. భాస్కర్ రావు మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా కేవలం విద్య సరిపోదని, ప్రాక్టికల్ నైపుణ్యాలు అత్యవసరమని స్పష్టం చేశారు. ఐటీఐ, ఏటీసీ వంటి సాంకేతిక విద్యా కోర్సులు యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. విద్యార్థి దశలోనే ఒక ప్రత్యేక నైపుణ్యాన్ని అభ్యసిస్తే భవిష్యత్తులో స్వయం ఉపాధి సాధించగలరని, ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా అవకాశాలను సృష్టించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలను యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న శిక్షణా కార్యక్రమాలు గ్రామీణ యువతకు కొత్త అవకాశాలను తెరుస్తున్నాయని, నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో ఇవి కీలకంగా మారుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో అధికారులు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లలో అందిస్తున్న కోర్సులపై అవగాహన కల్పించారు. టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధితో ఆదాయం పొందుతున్నట్లు వివరించారు. కొంతమంది శిక్షణార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, టైలరింగ్ షాపులు ఏర్పాటు చేసి నెలకు రూ.30,000 వరకు సంపాదిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణల ద్వారా ఆర్థికంగా స్థిరపడటమే కాకుండా ఆత్మవిశ్వాసం కూడా పెరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్



నాగిరెడ్డి, ఉపాధి కల్పన జిల్లా అధికారి సాహితి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, ఆలేర్ ఐటీఐ ప్రిన్సిపాల్ హరికృష్ణ, జిల్లా యువజన , క్రీడల అధికారి కె. ధనంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎల్ డి ఎం శివరామకృష్ణ, ఏఓ అంజిరెడ్డి, ఆర్ ఎస్ఇటిడైరెక్టర్ కిషోర్ కూడా హాజరై యువతకు మార్గదర్శకత్వం వహించారు

# హైకోర్టు తీర్పు చెంపపెట్టు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

**పోలగొని బొమ్మలరామారం ఏప్రిల్ 24 ప్రభాతవాం**



:కాళేశ్వరంపై పిసి ఘోష్ కమిషన్ చట్టబద్ధత లేదని హైకోర్టు తీర్పు నివ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ముమ్మాటికి పిసిసి కాంగ్రెస్ పార్టీ స్క్రిప్టు మాత్రమేనని దాంట్లో ఎలాంటి పసలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు పై దృష్టి పెట్టాలని ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె విరమణకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ ఉద్యోగి చనిపోవడం బాధాకరమని తెలంగాణ ఏర్పడ్డ ఆత్మీయత ఉండొద్దని గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందని కనీసం ఈ ప్రభుత్వం ఉద్యోగులను కాపాడుకోపోవడం విడ్డూరమని ఆయన అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కుక్కదువు ఉపేందర్ ముదిరాజ్ మైలారం నరసింహ జిల్లా నాయకులు బోనంకూర మల్లేష్ కుక్కదువ్వ గణేష్ ముదిరాజ్.. సీనియర్ నాయకులు ఉట్ల రమేష్ ఎల్లబోయిన సత్యనారాయణ ఉట్ల స్వామి యూత్ నాయకులు కోడిమాల వంశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శంకర్ మృతి కి సంతాప ర్యాలీ

మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం మూడవరోజు కొనసాగింది. సమ్మె లో భాగంగా డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరుతూ ఆత్మహత్యకి పాల్పడిన శంకర్ గౌడ్ కి నివాళులు అర్పించిన నాయకులు కార్యకర్తలు బస్టాండ్ నుంచి రాజీవ్ చౌక్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం మొండి వైఖరి మారాలని తక్షణమే ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు,సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికర మల్లేష్ ఎం సిపిఐయు పార్టీ రాష్ట్ర నాయకులు వసుకుల మట్టయ్య, అంజన్న పెల్లి రామలింగం, సాలె జగన్ ఎం సి పి యు జిల్లా నాయకులు పోతుగంటి కాశి వసుకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పక చేసుకోవాలి

తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 24, ప్రభాతవార్త

:మండల పరిధిలోని పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలిఅని మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత అన్నారు. రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోని ఎడల ప్రభుత్వ నుండి అందే వలు రకాల సంక్షేమ పథకాలు నిలిచిపోతాయి అని ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు, పట్టా దార్ పాస్ బుక్, ఆధార్ లింక్ తో ఉన్న ఫోన్ నెంబర్ వివరాలు తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలి. అన్నారు ఏ ఈ ఓ. తో పాటు మీసేవ కేంద్రాలలో కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది.అన్నారు ఇప్పటివరకు మండలంలోని 55 రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోని యెడల ఖరీఫ్ సీజన్లో యూరియా బుకింగ్ కూడా నిలిపివేసే అవకాశం ఉంది. కనుక ప్రతి రైతు వెంటనే ఏ.ఈ.వో ను సంప్రదించి రైతు గుర్తింపు కార్డు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని ఈ ప్రకటన ద్వారా తెలియజేసారు



## పేద కుటుంబానికి అండగా శ్రీరాంపురం గ్రామపంచాయతీ పాలకవర్గం

తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 24,ప్రభాతవార్త

: మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన మల్లేపల్లి యల్లమ్మ



ఇటీవలే అనారోగ్యం తో మరణించింది.పేద కుటుంబం కావడంతో హాస్పిటల్ ఖర్చులకే అప్పులు చేసి దిన కర్మ చేయలేని పరిస్థితి లో ఉన్నారు. అది తెలుసుకున్న గ్రామ సర్పంచి వడ్త్యా విజయ బాలు నాయక్, గ్రామ వార్డు నంబర్స్ అందరు కలిసి సుమారు 10 వేల విలువ కలిగిన 25 కేజీల బియ్యం, 20 కేజీల చికెన్, 5 కేజీల నూనె, ఒక ఫోటో ఫ్రేమ్ ను అందించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచి వడ్త్యా విజయ బాలు నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తో పాటు పేదలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వడ్త్యా విజయ బాలు నాయక్, ఉప సర్పంచి శివారెడ్డి వార్డు నంబర్స్ గజ్జల నాగమణి, యడవల్లి సాలమ్మ, జంగాల నరేష్, ఘ్యా రమేష్, గ్రామ పెద్దలు ఇస్రం మాణిక్యం, మాజీ ఉపసర్పంచ్ ఇస్రం ఎల్లమ్మ చంద్రయ్య, మంగమ్మ, అనూష, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో నైతిక విలువలు పంచే విధంగా ఒకేషనల్ బైబిల్ స్కూల్

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 24

హిల్ కాలనీలోని క్రీస్తు లూథరన్ దేవాలయంలో నిర్వహిస్తున్న వి.బి.ఎస్ (వేకేషనల్ బైబిల్ స్కూల్) కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని రెవరెండ్ ఫాదర్ ఎడ్ల రాజేశ్వరరావు, రెవరెండ్ ఫాదర్ ఎడికేవి ప్రసాద్ ఆధ్వర్యంలో సంఘ పెద్దల సమక్షంలో ప్రారంభించారు.మొదటి రోజు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 60 మంది చిన్నపిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారని వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే ఉద్దేశంతో ఈ వి.బి.ఎస్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బైబిల్ కథలు, ఆధ్యాత్మిక పాటలు, వినోదాత్మక కార్యాచరణల ద్వారా క్రైస్తవ



ధర్మంలోని నైతిక విలువలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్నామని రెవరెండ్ ఫాదర్ ఎడ్ల రాజేశ్వరరావు తెలిపారు. పిల్లల్లో మంచి ప్రవర్తన, ప్రేమ, క్రమశిక్షణ వంటి గుణాలను పెంపొందించడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆత్మీయ, మానసిక అభివృద్ధికి దోహదం చేస్తాయని సంఘ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికిచెంపపెట్టు

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులా అయిందని, నిజం ఎప్పటికైనా గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రాజకీయ లాభాల కోసం అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పీసీ ఘోస్ కమీషన్ నివేదికపై హైకోర్టు స్పష్టమైన తీర్పు కాంగ్రెస్ పార్టీ కుట్రలకు చెంపపెట్టు లాంటిదని, కాంగ్రెస్ పార్టీ ఆబద్దాలు, దుష్ప్రచారాలు బయటపడ్డాయని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ఇలాంటి కుట్రలతో తిరిగి ప్రాధాన్యం సంపాదించాలని చూస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి భయపడుతున్న కాంగ్రెస్ నాయకులు, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తూ రాష్ట్రాన్ని అస్థిరపరచాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలు వాటిన్నంటిని గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన తీర్పునిస్తారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలను మాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని లేనట్లయితే ప్రజలు గట్టి బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబునాయక్, మోసిన్అలీ, పట్టణ అధ్యక్షులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఇలియాస్, బిక్షం యాదవ్, గడ్డం దీపిక విజయ్, దినేష్, నాయకులు మాజీద్, దైద సత్యం, వల్లంపట్ల వినోద్, చిరు చిరుమామిళ్ళ వేణుగోపాలరావు, కోళ్ల నాగరాజు, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ అభివృద్ధికి కృషి

భట్టుగూడెం గ్రామ అధ్యక్షుడు గంగదేవి రాములు

బీబీనగర్,ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

భట్టుగూడెం గ్రామంలోని మత్స్యశాఖ కార్మికుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని సొసైటీ నూతన అధ్యక్షుడు గంగదేవి రాములు ముదిరాజ్ అన్నారు. మత్స్యశాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ గోద శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ మత్స్యశాఖ సొసైటీ నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగదేవి రాములు ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడు ఆడపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేడబోయిన కృష్ణ, డైరెక్టర్లు దానమోని రామారావు, పొలమోని రాజు, ఆడపల్లి నర్సింహ, ఆడపల్లి ఆగయ్య, మేడబోయిన రాములు, మేడబోయిన సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ అందరి సహకారంతో మత్స్య సహకార సంఘం అభివృద్ధి చేస్తామన్నారు.



ప్రభుత్వ పరంగా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నరావులపల్లి సర్పంచ్ కొమిరె శ్రీకాంత్, సొసైటీ పెద్దలు దానమోని నర్సింహ, పెద్ద నర్సింహ, కిషన్, సత్తయ్య, రామకృష్ణ, కుమార్, జంగయ్య, పొన్నాల నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## దేవాలయ భూములు సర్వే నిర్వహించాలి

బీబీనగర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

దేవాలయ భూములను సర్వే నిర్వహించాలని కోరుతూ కొండమడుగు దేవస్థానం కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని 164,167, 168,184,186 లోగల దేవాలయ భూములను సర్వే నిర్వహించి హద్దురాలను ఏర్పాటు చేయాలని కోరారు



## కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగన్మోహన్ రెడ్డి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త

కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భువనగిరి పట్టణ కేంద్రానికి చెందిన వడమటి జగన్ మోహన్ రెడ్డిని నియమిస్తూ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా దగా చేస్తున్నారని అన్నారు. .నా యొక్క నియామకానికి సహకరించిన రాష్ట్ర, తెలిపారు.



## మహేష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

గుండాల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

:మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ముత్యం సోమయ్య గౌడ్ కుమారుడు, పోలీస్ కమాండర్ ముత్యం మహేష్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడం జిల్లాలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. యువ వయసులోనే విధి నిర్వహణలో ఉన్న మహేష్ గౌడ్ మృతి స్థానిక ప్రజలను కలచివేసింది.ఈ విషాద ఘటనపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మహేష్ గౌడ్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పార్టీ తరఫున కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుండాల మండల అధ్యక్షుడు పింగళి విజయరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య ,జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ దయ్యాల కుమారస్వామి, బీజేపీ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ సుదగాని ఉదయ్ కిరణ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చేడ నాగయ్య, మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, అడ్డగూడూర్ రూరల్ అధ్యక్షుడు మధుసూదన్, మండల ఉపాధ్యక్షుడు బుక్క చంద్రశేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజ్, సాయి తేజ, నరసింహ, గొల్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**పెద్ద వూర, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



మండలంలోని పెద్దగూడెం వాస్తవ్యులు అయినటువంటి కూన్ రెడ్డి రాంరెడ్డి పారిజాత ఆహ్వానం మేరకు పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులు దిలీప్ రెడ్డి, యోగీశ్వర్ రెడ్డి లను, మండల కేంద్రం నందు సర్పంచ్ అయితగోని వెంకటయ్య గౌడ్ ఆహ్వానం మేరకు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొ ని మనవరాళ్లు విహా నిహాలను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి, వార్డు మెంబర్ పోలోజు రమేష్ చారి, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి ప్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, అలుగుబెల్లి యశ్వంత్ రెడ్డి, కునూరు సైదిరెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, అలుగుబెల్లి ఆదిరెడ్డి, బి.ఆర్.యస్.వి పెద్దవూర మండలం యువజన సంఘం అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్, వడిత్య విజయ్, ఇస్రం ప్రశాంత్, ఇస్రం లింగస్వామి, షేక్ అబ్దుల్ కరీం, గజ్జల నాగార్జున రెడ్డి, ధనుష్, రాహుల్, పెద్దగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం

**మోతె, ఏప్రిల్ 24 ప్రభాత వార్త.**



.మండల పరిధిలోని బిక్యా తండాకు చెందిన బి. సింధు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేయించుకోవడం వల్ల డబ్బు ఆదా కావడంతో పాటు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు కూడా పొందవచ్చని వైద్యాధికారి భవాని పేర్కొన్నారు. ఇటీవల ప్రజల్లో అవగాహన పెరగడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య కూడా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ జయలక్ష్మి ్మ, సూపర్వైజర్ పద్మ, స్టాఫ్ నర్స్ లు శ్రీదేవి, సుకన్య, ఏఎన్ఎం జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసీడింగ్ లెటర్స్ అందించిన ఎమ్మెల్యే,నాయిని.

**రాజేందర్ రెడ్డి ఏప్రిల్ 24(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం డివిజన్లో ఉన్న నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు కట్టుకోవడానికి ప్రొసీడింగ్ లెటర్స్ అందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ, శాసనసభ్యులు నాయిని. రాజేందర్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి 255 ఇంద్రమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ లెటర్స్ అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ నగమేయర్, గుండు. సుధారాణి, వరంగల్ గ్రంథాలయం చైర్మన్, ఎండి. అజీజ్ ఖాన్ కార్పొరేటర్లు, విజయ్ శ్రీ సయ్యద్ రజాలి, తోట. వెంకన్న, పోతుల. శ్రీమన్నారాయణ, ఏనుగుల. మానస, ప్రసాద్, మామిండ్ల. రాజు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు



# చేనేత రంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**చౌటుప్పల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎల్.రమణ డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా చేనేత హక్కుల సాధన సభ శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత రెండవది చేనేత రంగమని, చేనేత కార్మికులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నారని, తెలంగాణలో లక్షలాది మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, వ్యవసాయం తర్వాత వస్త్ర పరిశ్రమ రెండవ అతిపెద్ద రంగమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. డిస్కో కొనుగోలు విధానాన్ని పునరుద్ధరించాలని, 2వేల మంది అనుబంధ కార్మికులకు నెలకు రూ. 500లు చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది ఆధారపడే చేనేత పరిశ్రమను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఎమ్మెల్సీ రమణ అన్నారు. గత ప్రభుత్వంలో పెట్టిన థ్రిఫ్ట్ పథకాన్ని, నూలుపై 25శాతం సబ్సిడీని ఈ ప్రభుత్వం కొనసాగించాలని, చేనేత సహకార సంఘాల ఎన్నికలను వెంటనే నిర్వహించి చేనేత పరిశ్రమను పునరుద్ధరించాలని కోరారు. చేనేత నాయకులు రాజకీయంగా ఎదగాలని రాజ్యాధికారం దిశగా పయనించాలన్నారు. మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇరావత్రి అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, చేనేత నాయకులు ఎర్రమాధ వెంకన్న లు మాట్లాడుతూ గత ఎన్నికలలో చేనేతలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గతంలో ఉన్న చేనేత పథకాలను సంవత్సరకాలం పాటు నిలుపుదల చేయడమేకాక చేనేత వ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది. తమ ప్రభుత్వం ఇచ్చిన జీవోలనే విస్మరించి చేనేతలో టెండర్ విధానాన్ని తీసుకొచ్చింది. చేనేత రుణమాఫీ విషయంలో అనేక ఆంక్షలు తీసుకొచ్చింది. తిఫ్ట్ ఫండ్, యార్న్ సబ్సిడీ పథకాల అమలులో అనేక షరతులు విధించింది. చేనేత కళాకారుల ఆత్మ గౌరవాన్ని ప్రశ్నించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. చేనేత సహకార సంఘాల పావలా వడ్డీ నిధులు, 60 సంవత్సరాలు పై పడ్డవారి చేనేత భీమా డబ్బులు విడుదల కాలేదు. సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ మాఫీ విషయంలో ప్రభుత్వం మోనం వహిస్తుంది. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా జాప్యం చేయడం ద్వారా చేనేతల నాయకత్వాన్ని అడ్డుకుంటుంది. జిల్లా డైరెక్టర్లు లేకపోవడం వల్ల అధికారిక జిల్లా సమీక్షలో మన వాయిస్ లేకుండా పోయింది. టెస్కో పాలక మండలి లేకపోవడంతో అధికారుల మరియు ప్రభుత్వం ముందు మన నాయకత్వానికి కనీసం మర్యాద దక్కడం లేదు. కీలక నిర్ణయాలలో మన పాత్ర లేదు. ఫలితంగా మనపై వ్యతిరేక నిర్ణయాలు రుద్దబడుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే చేనేత జీఎస్టీని రియంబర్స్మెంట్ చేస్తామని భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. కామారెడ్డి డిక్లరేషన్లో చేనేతలకు ఇచ్చిన హామీల ఊసే లేదు. గత రెండు బడ్జెట్లలో పద్మశాలి కార్పొరేషన్ కి కేటాయించిన 100 కోట్లలో నయా పైసా ఖర్చు చేయలేదు. హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, పవర్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, పద్మశాలి కార్పొరేషన్లకి పాలక మండళ్లను నియమించలేదు. దీని కారణంగా మన సంక్షేమం మరియు అభివృద్ధి కుంటుపడడమేకాక మన రాజకీయ అవకాశాలను దెబ్బతీసింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సైతం అనేక పథకాలను రద్దు చేయడమేకాక ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా కోటి మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ రంగానికి కేవలం 200 కోట్ల బడ్జెట్ కేటాయించి తీవ్ర అన్యాయం చేసింది. తక్షణమే చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు కర్నాటి వెంకటేశం, చిక్కా నరసింహ, కందగట్ల బిక్షపతి, చిరందాసు ధనంజయ, పిల్లలమర్రి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

## డి లిమిటేషన్ బిల్లుతో మహిళా బిల్లును ముడి పెట్టడం సరికాదు

**. కోదాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా బిల్లును డీ లిమిటేషన్ బిల్లుతో ముడి పెట్టడం సరైనది కాదని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ఎల్ఐసి ఏజెంట్స్ బిల్డింగ్ లో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. 2023 లోనే మహిళా బిల్ పాస్ అయిందని, ఇండియా కూటమి తో సహా దాదాపు అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వడంతో ఆ బిల్ పాస్ అయ్యిందన్నారు. ఎప్పుడో పాస్ అయిన బిల్లును డిలిమిటేషన్ బిల్లుతో ముడి పెట్టడం ఏమిటని, ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తలపెట్టిన 50!! అధిక స్థానాలను పునర్విభజనలో పొందుపరస్తామని చెప్పడం వల్ల



దక్షి ణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. . కార్మికులు ఎవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని కార్మికుల వెంట సిపిఐ పార్టీతో పాటు పలు ప్రజా సంఘాలు అండగా ఉంటాయన్నారు. బత్తినేని హనుమంతరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో బెజవాడ వెంకటేశ్వర్లు, యల్లావుల రాములు, ధూళిపాళ ధనుంజయ నాయుడు, మేకల శ్రీనివాసరావు, యల్లంల యాదగిరి, కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, ఎస్ కే లతీఫ్, పోకల వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, ఎస్ కే సాయిబెల్లి, నంద్యాల రామిరెడ్డి పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధే లక్ష్యం

**సర్పంచ్ నీరజ శ్రీనివాస్ గౌడ్**

**ఆత్మకూరు, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):**

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభ గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. సభలో గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలోని రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, గృహ పథకాలపై గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తున్నామని, నీరుకుళ్ళను ఆదర్శ



గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

**త్రిపురారం, ఏప్రిల్ 24. ప్రభాతవార్త:.**

భారత రాజ్యాంగం 73వ చట్టసవరణ అనుసరించి 1993 ఏప్రిల్ 24 నుండి అమల్లోకి వచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ గుర్తింపు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో స్థానిక సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహిం ప్రతిజ్ఞ చేయించారు మీణ భారతావణి ని చేరువ చేసేందుకు 2010 జాతీయ పంచాయతీరాజ్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. గ్రామపంచాయతీ పాలక మండళ్లు, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కమిటీ డిమాండ్



**నార్కట్ పల్లి ప్రభాతవార్త, ఏప్రిల్ 24** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలి అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నార్కట్పల్లి పట్టణ కమిటీ సమావేశం ఈరోజు నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న గారు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జీఓ నెం.51ను రద్దు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం. నరసింహ, అధ్యక్షుడిగా మెడి శ్రీను, ఉపాధ్యక్షురాలిగా కొత్తూరు శంకరమ్మ, ప్రధాన కార్యదర్శిగా కొండ వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా జిల్లా పవిత్ర, కోశాధికారిగా మంద శంకర్ ఎన్నికయ్యారు.

## తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి ప్రభాతవార్త , ఏప్రిల్ 24



త్రైత శకం 48వ సంవత్సరం తెలుగు క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించారు. మన సభ్యత సాంప్రదాయాలను కొనసాగిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊషయ్య, సట్టు సత్తయ్య, 13 వ వార్డు సభ్యులు మట్టిపెల్లి శ్రీను, పల్లెర్ల ప్రవీణ్, తెలుగు యువకవి నర్ర ప్రవీణ్ రెడ్డి, ఇడుకుళ్ళ సంపత్, మంచికంటి సంతోష్, బండారు రాంబాబు, మంచికంటి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదులూరులో పంచాయతీ రాజ్ దినోత్సవం..



**కట్టంగూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త,** జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో సర్పంచ్ విప్పులపల్లి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, రైతులు, మహిళలు, యువకులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి గ్రామ పంచాయతీ పునాదిగా నిలుస్తుందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధం, ఉపాధి హామీ, రైతు సమస్యలు, మహిళా సాధికారత వంటి అంశాలపై చర్చించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామ స్వరాజ్యమే దేశానికి పునాది అనే నినాదంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకన్న, జిపిఓ జయరాజు, ఉపసర్పంచ్ చింత నాగార్జున వార్డు సభ్యులు నలమాద సైదులు, దండంపల్లి శ్రీను, పొన్న రమేష్, శ్యామల తుకారం, సూరారపు అనిత, తూర్పాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల చూపిన ప్రజ్ఞ, కరుణ, పోరాటాల బాటలో ముందుకు సాగాలి

### ఆచార్య ఇటికాల పురుషోత్తం



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 24** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య ఇటికాల పురుషోత్తం, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కమిషనర్ దేశాల భూపాల్, ప్రొఫెసర్ మహమ్మద్ అబ్దుల్ మాలిక్ హాజరై త్యాగధనుల సేవలను కొనియాడుతూ విద్యార్థులకు కర్తవ్య బోధ చేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఇటికాల పురుషోత్తం తన ప్రసంగంలో విద్య ద్వారా సంక్లిష్టతలకు సమాధానాలు, సన్మార్గానికి, సామరస్యతలకు బాటలు వేస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని విద్యను సాధనంగా భావించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు. విద్యా ద్వారా పరిపూర్ణమైన మార్పుతో పాటు ప్రపంచాన్ని పరిచయం చేసి ముందుకు నడిపించే సాధనంగా కీర్తించారు. సదాశయంతో మంచి దృక్పథంతో ప్రణాళికతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరు అనడానికి మహనీయుల జీవితాలే సాక్ష్యం అన్నారు. వారి అడుగుజాడల్లో పయనించి దేశాన్ని అభివృద్ధి పదంలో నడపాలని సూచించారు. ప్రజ్ఞ కరుణ పోరాటాల బాటలు భావితరాలకు స్ఫూర్తి అన్నారు. ఆర్థిక కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ జీవితంలోని సవాళ్లను స్వీకరించి, నైరాశ్యానికి తావు లేకుండా అంచలంచలుగా తమను తాను మలుచుకొని కోట్ల మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన పూలే అంబేద్కర్ మహనీయుల జీవితాలు ఆదర్శమన్నారు. అనంతరం ఆచార్య అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ మహనీయుల రచనలు ప్రపంచవ్యాప్తంగా ఎందరో నాయకులను తీర్చిదిద్దాయని సత్యశోధనకు అధ్యయనమే ఏకైక మార్గమని, ఈ రెండేళ్ల కాలంలో విద్యార్థులు జ్ఞానార్జన వైపు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కళాకారుడు రేలారే ప్రసాద్ తన పాట మాటతో విద్యార్థులను అలరించారు. అనంతరం విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆచార్య సరిత, ఆచార్య అలువాల రవి, డా రవితేజ, ఆచార్య వసంత, డా అరుణప్రియ, డా ప్రేమ్ సాగర్, డా మద్దిలేటి, డా జ్యోతి, డా సబీనా హెరాల్డ్, డా హరీష్ కుమార్, డా దోమల రమేష్, డా మిరియాల రమేష్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వీయ జనగణనలో వివరాలు నమోదు చేసుకోవాలి

### " - తహసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 24** జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) సౌకర్యాన్ని ప్రజలు వినియోగించు కోవాలని నార్కట్పల్లి తహసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ ఇంటి నుంచే మొబైల్, ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్ ద్వారా ఆన్లైన్‌లో వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. స్వీయ గణన కోసం హెచ్టీటీపీఎస్ ://ఎస్ఈ. సి ఈ ఎన్ ఎస్ యు ఎస్. జియో వి.ఐ ఎన్ అను వెబ్‌సైట్ నందు ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మొత్తం 34 అంశాలకు సంబంధించిన వివరాలను కేవలం 2-3 నిమిషాల్లో సులభంగా నమోదు చేయవచ్చని పేర్కొన్నారు. నమోదు పూర్తైన వెంటనే" హెచ్ " అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ ఈ ఐడి ఉత్పత్తి అవుతుందని, ఆ సంఖ్యను జనగణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు చూపించడం ద్వారా ధృవీకరణ ప్రక్రియ పూర్త వుతుందని వివరించారు. డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో ఎలాంటి అపోహలు అవసరం లేదని, అందించిన వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే గ్రామాల్లో ఈ ప్రక్రియలో ప్రజలకు సహాయం చేయడానికి పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు ఇతర ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

## అర్హులైన వారికి ఉపాధి హామీ పనులు కల్పించాలి

### డిఆర్డీవో శేఖర్ రెడ్డి శేఖర్ రెడ్డి



**డిండి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త,** గ్రామాల్లోని అర్హత గల కూలీలందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి పథక సంచాలకులు శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున డిండి మండల పరిధిలోని కందుకూరు బోలనపల్లి నర్సరీలను పరిశీలించారు. బొల్లనపల్లి లో పని జరిగే ప్రదేశంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలు ప్రస్తుత వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకే పనులు చేపట్టాలని, పని ప్రదేశాలలో కూలీలకు మంచినీటి వసతి తో పాటు, నీడ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో పెట్టుకొని కూలీలకు గరిష్ట వేతనం పొందేలా చూడాలని ఎంపీడీవో ఎస్పీ వెంకన్న ఏపీఓ శ్రీనివాసు లను ఆదేశించారు. ఆయా నర్సరీలో గల మొక్కలను సంరక్షించి వర్షాకాలంలో పంపిణీకి సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఏలు మేఘ్యా నాయక్, మదన్ లాల్, ఈసీ వెంకటాచారి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రాపోలు కళమ్మ మృతికి పలువురి సంతాపం

కట్టంగూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలోని పద్మశాలి కాలికి చెందిన రాపోలు కలమ్మ మృతి చెందడంతో పలువురు, తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆమె కుమారుడైన రాపోలు వెంకటేశ్వర్లు ను ఓదార్చారు. సంతానం వ్యక్తం చేసిన వారిలో కట్టంగూరు ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుచ్చాల వెంకన్న గౌడ్ , గోశిక అంజన్ కుమార్, బొమ్మగాని మహేష్ గౌడ్, ముషం ఉమేష్, గంజి వెంకటేశం, గంజి వీరయ్య, గంజి గంగయ్య, రెడ్డిపల్లి స్వామి, కదారి మల్లికార్జున్, కోమటి గోవర్ధన్, ముషం ఉమేష్, రాపోలు మల్లయ్య, మేడి విజయ్, కోమటి గోవర్ధన్, బొమ్మ ప్రసాద్, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## జనాభా గణన రెండవ బ్యాచ్ శిక్షణ శిబిరం

**తుర్కపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త** తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జనాభా గణన రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని తాసిల్దార్ రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి జరిగే జనాభా గణన ఎంతో ప్రత్యేకమైనదని, విశిష్టమైందని ఎమ్యూమరేటర్స్, సూపర్వైజర్లు తమ తమ సొంత స్మార్ట్ ఫోన్లలో ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ఉపయోగించి కుటుంబం నుండి సమాచారాన్ని సేకరిస్తారని అన్నారు. దీని ద్వారా దేశ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. భారత దేశ ప్రజల ప్రయోజనం కోసం వివిధ సంక్షేమ పథకాల ప్రణాళిక రూపకల్పన కోసం మూల సమాచారాన్ని జనాభా గణన అందిస్తుందని అన్నారు. అందువల్ల ఎన్యుమరేటర్స్ కేవలం సమాచారం సేకరించడమే కాకుండా వారు ఒక జాతీయ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మంజుషా రాణి, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు

